## నేడు ఢిల్లీలో సమావేశం కానున్న విపక్ష ఇండియా కూటమి

హాజరు కానున్న 23 రాజకీయ పార్టీలు

విపక్ష ఇండియా కూటమి నేడు ఢిల్లీలో సమావేశం కానుంది. కేంద్ర విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలన్న ఎజెండాతో ఇండి కూటమి భేటీ జరగనుంది. తమ కూటమి భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమన్న ఇండియా కూటమి, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నా ఐక్యంగానే ఉన్నామన్నారు. ఇవాళ ఈ


మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## తెలుగు రాష్ట్రాలను తాకిన నైరుతి రుతుపవనాలు..

రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు..!

ఓవైపు ఎండలు, మరోవైపు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ అత్యంత చల్లని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తూ ముంగిట్లోకి వచ్చేశాయి. పశ్చిమ-మధ్య,

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 08 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 92 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'మా మోదీ నదులను ప్రక్షాళన చేశార'ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను ఢిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.




# అడ్డుపడకండి

## మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల

- మూసీ ప్రక్షాళనపై రాజకీయాలు ఎందుకు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు
- మూసీ ప్రక్షాళనకు ఉద్దేశపూర్వకంగా అడ్డు
- కేంద్రం నుండి అనుమతులు ఎందుకు రాలేదు
- కిషన్ రెడ్డి కేటీఆర్‌కు సహకరిస్తున్నారు
- గంగా నదిని అక్కడ ప్రక్షాళన చేస్తున్నారు
- సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డిని డిమాండ్
- కిషన్ రెడ్డి సంగతి జూన్ 15 తర్వాత తేలుస్తా..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన



### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రూ.1,511 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

హైదరాబాద్ మహానగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా

మిగతా 2లో..

ఓ కేంద్రమంత్రి హైదరాబాద్ మెట్రో విస్తరణను ఢిల్లీలో అడ్డుకుంటున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీజేపీలో ఉంటూనే బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు సహకరిస్తున్నారని స్వయంగా ఆ పార్టీ నేతలు చెబుతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం నుండి అనుమతులు ఎందుకు రావడం లేదో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఉప్పల్ భగాయత్ వేదికగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు సాంకేతిక సేవలను ప్రారంభించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం,

మిగతా 2లో..

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత..

ఇరాన్ నిఘా స్థావరాలపై అమెరికా బాంబు దాడులు

గోరుక్, ఖేష్మ్ దీవులలోని నిఘా కేంద్రాలతో దాడి



అమెరికా శనివారం నాడు ఇరాన్ తీర ప్రాంతంలోని రాడార్ స్థావరాలపై దాడి చేసింది. అంతకుముందు హర్మ్యూజ్ వైపు ఇరాన్ ప్రయోగించిన డ్రోన్‌ను అమెరికా సైన్యం కూల్చివేసింది. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాంతో ఈ దేశాల మధ్య శాంతి చర్చలు జరిగే ప్రయత్నాలు కష్టతరం కావచ్చు. నాలుగు ఇరాన్ డ్రోన్‌లు ఆ ప్రాంతంలోని నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయని అమెరికా సైన్యం నమ్ముతోందని ఒక అమెరికా అధికారి రాయిటర్స్‌కు తెలిపారు. ఆ తరువాత అమెరికా ఇరాన్ నిఘా స్థావరాలపై దాడి చేసింది. వాటిలో గోరుక్, కేశం ద్వీపాలు ఉన్నాయి. ఈ రెండు హర్మ్యూజ్ జలసంధికి చాలా దగ్గరగా ఉన్నాయి. అమెరికా తాజా దాడులను ఏప్రిల్ 8న జరిగిన కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనగా ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇలాంటి ఉల్లంఘనలు పదేపదే జరగడం వల్ల అమెరికా ఉద్రిక్తతలను తగ్గించే ఉద్దేశంలో లేదని తాము భావిస్తున్నట్లు స్పష్టం చేసింది. చట్టవిరుద్ధమైన చర్యలు, ఉద్రిక్తతలు పెరగడానికి అమెరికా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. తమ దేశంపై అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్..

మిగతా 12లో..

## జూన్ 15న స్కూల్స్ రీఓపెనింగ్

తెలంగాణలో పాఠశాలల రీఓపెన్‌పై విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ముందుగా నిర్ణయించిన తేదీని మారుస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు జూన్ 12న కాకుండా జూన్ 15వ తేదీన పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్

మిగతా 12లో..



## మీ తాటాకు చప్పుళ్లకు భయపడను

- నేనేంటో తెలంగాణ ప్రజలకు తెలుసు
- 12 పార్టీలు తిరిగి ఈ పార్టీలో చేరలె..
- నేను పుట్టింది బీజేపీలోనే.. చనిపోయేదీ ఈ పార్టీలోనే
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



నన్ను ఆపగలిగే వ్యక్తి ఇంకా తెలంగాణ గడ్డపై పుట్టలేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఏ అంశంపై ఎక్కడ చర్చ పెట్టినా పాల్గొనడానికి తాను సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు కేంద్రం సహకరించకపోతే కిషన్‌రెడ్డి పొలిమేర దాటబోరంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. 'మీరు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోయే వ్యక్తిని కాను. మీ తాటాకు చప్పుళ్లకు

మిగతా 2లో..

## తెలంగాణకు శాపమే..

- తెలంగాణ జలాలను రేవంత్ రెడ్డి తాకట్టు పెడుతున్నారు
- గురువు చంద్రబాబు కోసం రేవంత్ తాపత్రయం
- తెలంగాణ నీటి హక్కులు కాలరాస్తుంటే ఊరుకోం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



ఏపీ తెలంగాణ మధ్య నదీ జలాల విషయం మరోసారి తీవ్ర వివాదానికి దారి తీసింది. తెలంగాణ సర్కార్ తీరు, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై.. ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. తన గురువు చంద్రబాబు కోసం.. తెలంగాణ జలాలను రేవంత్ రెడ్డి తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులు కాలరాస్తుంటే.. బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్

మిగతా 2లో..

## నేటి నుంచి చేప ప్రసాదం పంపిణీ

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభం**

మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుంది. మంగళవారం సైతం చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత ఏడాది జరిగిన కొన్ని అవాంఛనీయ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. రద్దీని నియంత్రించేందుకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఈసారి ప్రత్యేకంగా 35 కౌంటర్లను అందుబాటులోకి తెచ్చారు. ఒకవేళ పంపిణీ సమయంలో వర్షం పడినా ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యేకంగా షెడ్ల పరిధిలోనే ప్రసాదం పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం కోసం మత్స్యశాఖ ఆధ్వర్యంలో

మిగతా 12లో..

## రక్షణ, భద్రత, వాణిజ్యంపై విస్తృత చర్చలు

ఇండోనేసియాతో భారత్ సమావేశం



రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య

మిగతా 12లో..

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..

భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ, సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన భారీ నిరసనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు'లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ గడ్డపై నుంచి డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

మిగతా 12లో..

## మీకు హిట్లరే స్ఫూర్తి ..

- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా
- రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ

మిగతా 2లో..

## ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్‌గా రమేష్



**జన్నారం, జూన్ 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం ఐటిఐ, ఏటిసి ఇన్చార్జి ప్రిన్సిపల్ గా వై రమేష్ ఉన్నత అధికారులు నియమించారు. ఇప్పటివరకు ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వర్తించిన రాములును సిరిసిల్ల ఐటిఐ కళాశాలకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో మంచిర్యాల ఐటిఐలో ట్రైనింగ్ ఆఫీసర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వై.రమేష్ ను జన్నారం ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపల్ వై రమేష్ మాట్లాడుతూ అధ్యాపకులు సిబ్బంది సహకారంతో విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు.

## నందుపా వంతెన పనులు త్వరగా పూర్తిచేయాలి

**- ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతిపత్రం అందజేత**



**ఆసిఫాబాద్ జూన్ 7 ప్రజా జ్యోతి :** వాంకిడి నుంచి కాగజ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న నందుపా వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ దండే విఠల్‌ను కనర్‌గాం ఉపసర్పంచ్ జీవన్ కోరారు. ఆదివారం ఆయనను కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. వంతెన నిర్మాణం ఆలస్యం కావడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ దండే విఠల్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల రవాణా కష్టాల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన మంచి పనులే, ప్రజలలో చిరస్థాయిగా నిలుపుతాయి



**జన్నారం, జూన్ 7 (ప్రజాజ్యోతి) :** పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సేవలు మంచి బదిలీపై వెళ్లిన తర్వాత కూడా చిరస్థాయిగా ఆ పనులు నిలుస్తాయని, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుగులావత్ సంగీత రవి నాయక్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్ అన్నారు. ఆదివారం జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, ఏడు సంవత్సరాలు విధులు నిర్వహించి, బదిలీపై దండపల్లి మండలం అల్లీపూర్ గ్రామ కార్యదర్శిగా బదిలీపై వెళ్లిన మేక లావణ్య కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మేక లావణ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేశారన్నారు. ఏడు సంవత్సరాల తమ విధులలో ఎన్నడు కూడా వివాదాలు లేకుండా తమ పాలనను సాగించారన్నారు. సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో గ్రామ ప్రజలు పాలకవర్గ సభ్యుల సహకారం ఎంతో అందించారన్నారు. మరి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జాడి గంగాధర్ సర్పంచ్ గా ఉన్న సమయంలో, తను కొత్తగా కార్యదర్శిగా విధుల్లోకి చేరానన్నారు. ఆ కాలంలో తనకు ఎన్నో పనులు నేర్పిస్తూ, ప్రభుత్వ జీవోల ప్రకారం ఎలా మెల్లగాలో, ప్రజల్లో ఎలా ఉండాలో, అభివృద్ధి ఎలా చేయాలో, తమకు క్షుణ్ణంగా వివరిస్తూ తమను ముందుకు నడిపించారన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో తమ మొట్టమొదటి పోస్టింగ్ కావడంతో ఇక్కడే ఎన్నో కొత్త అనుభవాలు నేర్చుకున్నామన్నారు.. గ్రామస్తులు ఎంతో సహకరించారన్నారు. తిమ్మాపూర్, సర్పంచ్ గా జాడి గంగాధర్, ఉప సర్పంచ్ వారి వాడు సభ్యులంతా కలిసి తమకు సహకరించాలన్నారు. అలాగే కొత్తగా ఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులు కూడా ఆరు నెలల నుంచి తమకు సహకరించారన్నారు. గ్రామ నూతన కార్యదర్శి కళ్యాణికి శాలువాతో సత్కారం. అలాగే తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శిగా జన్నారం మండలంలోని బంగారు తండా గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించి తిమ్మాపూర్ కార్యదర్శిగా వచ్చిన కళ్యాణికి గ్రామ, పాలకవర్గ సభ్యులు నాయకులు, పెద్దలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కళ్యాణి, ఉప సర్పంచ్ నాగేష్, మాజీ ఉపసర్పంచ్ అసునూరి పద్మ, వాడు సభ్యులు సిద్ధం స్వప్న, దేవికా కృష్ణవేణి కు కాటికారి జ్యోతి, మల్లేష్ బోర్లకుంట శంకరయ్య, నాయకులు, గుగ్లావత్ రవి,జాడీ వెంకటయ్య, చిందం చంద్రయ్య, చిందం, స్వప్న జునుగురి మల్లయ్య, జాడి రాజన్న యుగంధర్ శ్రీనివాస్, అమ్మల భూమయ్య, సుధాకర్ భూమయ్య, చిందం శ్రీనివాస్, శ్రావణ్ మల్లేష్, కే శివాజీ, రక్షణ రావు ఆనందం, తదితరులు పాల్గొన్నారు..

## లుంబిని దీక్ష భూమిలో ఘనంగా బుద్ధ వందనం



**ఆసిఫాబాద్, జూన్ 7 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో ప్రతి ఆదివారం నిర్వహించే వారాంత బుద్ధ వందన కార్యక్రమం ఈ వారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. వి.వి. కార్స్ ౘ రియల్ ఎస్టేట్ డీల్స్ విజయవంతమైన సందర్భంగా నిర్వాహకుడు వైరాగడే లోహజీ భక్తులకు అరటి, ఖర్జూరం, చెర్రీ పండ్లతో పాటు మిక్స్‌డ్ హనీ డ్రై ఫ్రూట్స్‌ను ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు బుద్ధుని శాంతి, సమానత్వం, మానవతా విలువల బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లుంబిని సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసాదే ప్రశాంత్, కౌన్సిలర్ జాడి వినోద్, దుర్గం తుకారాం, వైరాగడే రాజ్‌కుమార్, అనిల్, చెంద్రీ పెంటయ్య, దుర్గం సుధాకర్, చునర్కర్ తుకారాం, ఉప్రే వినేష్ తదితరులతో పాటు 69 గ్రామాల నుంచి వచ్చిన బౌద్ధ ఉపాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లి (బి) గ్రామానికి ముఖ్య అతిథిగా వచ్చిన కలెక్టర్

**కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికిన సర్పంచ్ కటకం సంజీవ్**





**అదిలాబాద్ టౌన్, జూన్ 7 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా తలమడుగు మండలం పల్లి (బి)గ్రామానికి శనివారం ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా వచ్చారు. ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల పునరుద్ధరణకు ప్రతి బోర్ వెల్ తో పాటు రీఛార్జ్ స్ట్రక్చరు ను నిర్మించుకోవాలని చించారు. యువత మత్తు పదార్థాలు గంజాయి,తంబాకు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మరియు బిఎల్ఓలు జూన్ 24 లోగా ఓటర్ జాబితా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్ లైన్,సిసి రోడ్లు అంగన్వాడి భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు . అర్హులైన ప్రతి ఎస్టీ కుటుంబానికి ఉచిత విద్యుత్ మీటర్లు అందించాలని, లు లైన్లను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో సర్పంచ్ బాధ్యత చాలా కీలకమైనదని గ్రామ ప్రజలు ఏ సమస్య వచ్చిన సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన సర్పంచ్ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించాలన్నారు. తర్వాత గ్రామ ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. గ్రామానికి కలెక్టర్ రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, గ్రామ సర్పంచ్ కటకం సంజీవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం అందించాలి





**- జిల్లా ఆహార భద్రత అధికారి సునీత**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, (ప్రజాజ్యోతి) :**
అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా ఆహార భద్రత అధికారి సునీత అన్నారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక", ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఆహార భద్రతాధికారి సునీత మాట్లాడుతూ, సమాజంలో చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార నాణ్యత, భద్రతా ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేసే ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీ విధానాలలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను సాధించడంలో భాగంగా, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహార నియమాలు అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, అంగన్వాడి టీచర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి






**- లేకుంటే మిలిటెంట్ పోరాటం చేసి సాధించు కుంటాం**

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్**

**ఇచ్చోడ, జూన్ 7, (ప్రజాజ్యోతి) :**
మధ్యాహ్నం భోజన కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనట్లయితే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి అవసరమైతే మిలటెంట్ పోరాటానికి సిద్ధ మై సమస్యలను సాధించు కుంటామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విలాస్ హెచ్చరించారు. ఎండిఎం జిల్లా జనరల్ బాడీ సమా వేశం ఆదివారం ఇచ్చోడలో జరిగింది. ఏఐటీయూసీ అను బంధ సంఘం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం పెద్దమ్మ శాంతబాయిల అధ్యక్షతన ఇచ్చోడలోని ఎంఇఓ ఆఫీస్‌లో నిర్వహించారు.

ఈ సమావేశంకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ ముఖ్యతిథులుగా పాల్గొన్నారు.

ఆయన తో పాటు ఏఐ టీ యూసీ అధ్యక్షులు భారతల గోవర్ధన్, జిల్లా ప్రధాన కార్యద ర్శి సిర్ర దేవేందర్, జిల్లా డిప్యు టీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గంగ య్య, కీర్తి రమణ, ఎస్ కె.ఉస్మాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ మాట్లాడుతూ ఎండిఎం కార్మికులు దాదాపుగా 25 సంవత్సరాలనుండి ప్రభుత్వ పాఠశాలల్లో బాల బాలికలకు మధ్యాహ్నం వంట చేసి పెడుతున్నారన్నారు. కానీ నేటికీ గత ప్రభుత్వాలు కానీ, నేటి ప్రభుత్వాలు ఎం డి ఎం కార్మికులను పట్టించు కో వడం లేదన్నారు. ప్రస్తుత రే వంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి రాగానే ఎండిఎం కార్మి కులకు రూ. 10.వేయిలు వే తనాలు ఇస్తామని చెప్పి నేటి కీ రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కార్మికులను ప ట్టించు కోకపోవడం సిగ్గు చేటన్నారు.

ఎండిఎం కార్మికులకు కనీసం, సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు చె ల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎండిఎం కార్మికులకు జిల్లా మహాసభలు ఈ నెల 14.న జిల్లా కేంద్రంలోని బజరంగ్ పంక్షన్ హాలులో జరుపు కొనున్నమని, ఈ మహాసభలకు ఎండిఎం రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ్ పావని హాజరు కానున్నారని అన్నా రు.ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించు కొని మిల్టెంట్ పోరాటాలు చేయడానికి కార్మికులు వెనకా దరని ప్రభుత్వాలను హెచ్చ రించారు. అనంతరం ఎం డి ఎం ఇచ్చోడ మండల నూతన కార్యవర్గాన్ని 7తో ఎన్నుకు న్నారు. అధ్యక్షురాలుగా జు ట్టు పెద్దమ్మ, కార్యదర్శి గా పెం దుర్ సింధు లను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో బోథ్, ఇచ్చోడ, బజార్ హ త్నూర్, గుడిహత్నూర్, సిరి కొండ, మండలాల ఎండిఎం కార్మికులు పాల్గొన్నారు.

# వీబీ రాంజీ పథకం రద్దు చేయాలి

**- పాత ఉపాధి హామీ చట్టం పు నరుద్దరణ చేయాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఆర్ వెంకట్ రాములు**






**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ పేదలను మరింత పే దలుగా మార్చే వీ బీ రాంజీ ప థకం రద్దు చేసి పాతమహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్దరణ చేయా లనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాము లు డిమాండ్ చేశారు. ఆది వారం భాశెట్టి మాధవరావు భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 4 వ మహాసభ లు ఘనంగా జరిగాయి. ముం దుగా కామ్రేడ్ సుందరయ్య చి త్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి, అమర వీరు లకు శ్రద్ధాంజలి ఘటించి నివా ళి అర్పించారు. అనంతరం జి ల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్ష తన జరిగిన మహాసభలో ము ఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి ఆర్ వెంకట్ హాజరై మహాసభ ప్రారంభ ఉపన్యా సం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీ ణ పేదలకు ఆర్థికంగా బలోపే తం చేసే ఉపాధి చట్టం నిర్వీ ర్యం చేయడం ఆపాలని డి మాండ్ చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతూ పేదల నడ్డి విరుస్తూ భారాలు మోపుతుందని, పేద ప్రజలపై ధరల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.జులై 1న దేశ వ్యాప్తంగా పాత ఉపాధి హామీ చట్టం పునరుద్దరణ చే యాలనే డిమాండ్ తో జరిగే దేశ వ్యాప్త నిరసనలు జయప్ర దం చేయాలనీ పిలుపు నిచ్చా రు. జూన్ 20, 21, 22 మహ బూబ్ నగర్ లో జరిగే సంఘం రాష్ట్ర మహాసభలను జయప్ర దం చేయాలనీ ఈ మహాసభ లకు త్రిపుర మాజీ ముఖ్య మంత్రి మాణిక్ సర్కార్ పా ల్గొంటారని కూలీలు పేదలు జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హా జరై జయప్రదం చేయాలనీ పి లుపునిచ్చారు. జిల్లా కార్యద ర్శి లంకా రాఘవులు వ్యవ సాయ కూలీల సమస్యలపై తీర్మానం ప్రవేశ పెట్టారు. వీ బీ రాంజీ పథకం రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టం పునరు ద్దరణ చేయాలని, కూలీ రేట్ల ను పెంచాలని, పెరిగిన ధరల కు అనుగుణంగా పెంచాలని, వ్యవసాయ కార్మికులకు కేంద్ర సమగ్ర చట్టం తేవాలని, భూ సమస్యలను పరిష్కరించాల ని, పేదలకు భూములు పంచాలని, కౌలు రైతుల సమ స్యలు పరిష్కరించాలని తది తర అనేక తీర్మాణాలను ఆ మోదించారు. ఈ కార్యక్రమం లో టిఎజిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీ ఐ టీయూ జిల్లా అధ్యక్షులు బొ జ్జ ఆశన్న, కార్యదర్శి అన్న మొల్ల కిరణ్, సంఘం జిల్లా అధ్యక్షులు నెళ్ల స్వామి, కా ర్యదర్శి లంకా రాఘవులు, నాయకులు ఆశన్న, డి చిం టూ, రాజక్క, ఎన్ పిఆర్ డి జిల్లా అధ్యక్షులు అరిఫా తది తరులు పాల్గొన్నారు.

## గజ్జలమ్మ దేవికి ప్రత్యేక పూజలు



**కుంటాల జూన్ 07 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రమైన కుంటాలలో ప్రసిద్ధి గంచిన గ్రామ ఇలావేల్పు గజ్జలమ్మ, ముత్యాలమ్మ,మహాలక్ష్మి అమ్మవర్ల, ఆలయలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించరు,అరతి, అర్చన, అభిషేకలు చేశారు,నిజామాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని కోరికలు తీర్చే తల్లికి కోడెలు కోసి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా అమ్మ వరికి బోనం దీప నైవేద్యలు సమర్పించి వ్యవసాయలు పనులు ప్రారంభిస్తామని అమ్మవారి ఆశీస్సులతో అధిక దిగుబడలుతో సిరులు కురుస్తాయని భక్తులు అన్నారు, ఆలయ పూజారి ఆధ్వర్యంలో జరిగిన పల్లకి సేవలో పాల్గొని తీర్థం ప్రసాదలు అందిపూచ్చుకున్నారు.

## సూర్య నగర్‌లో కూలర్ షాక్ తగిలి బాలుడి దుర్మరణం



**సోనాల, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలంలోని సూర్య నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆడే అర్జున్, అరుణ దంపతుల కుమారుడు ఆడే ధీరజ్ కూలర్ షాక్ తగిలి మృతి చెందాడు. ఆదివారం ఉదయం ఇంటిలో నడుస్తున్న కూలర్‌ను ధీరజ్ ప్రమాదవశాత్తు తాకాడు. కూలర్ బాడీకి విద్యుత్ సరఫరా అవుతుండడంతో, ధీరజ్ తీవ్రమైన విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. స్థానిక ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. స్థానికంగా ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

## మొహర్రం ముందు పిరీలా బంగ్లాకు మెరుగులు

**- పెయింట్, వీధి దీపాలు వేయిస్తామని కౌన్సిలర్ల హామీ**



**ఆసిఫాబాద్ జూన్ 7 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని జనక్కపూర్‌లో మొహర్రం ఏర్పాట్లు ఊపందుకున్నాయి. పండుగను ఘనంగా నిర్వహించేందుకు పిరీలా బంగ్లాకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. ఆదివారం 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ కొండ భారతి తనయుడు కొండ సాయిలను బంగ్లా వద్దకు ఆహ్వానించారు. మత సామరస్యానికి ప్రతీకైన మొహర్రం సందర్భంగా బంగ్లాకు పెయింట్ వేయించాలని, వీధి దీపాలు అమర్చాలని విన్నవించారు. స్పందించిన కౌన్సిలర్లు పండుగలోపు పెయింట్, వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**జన్నారం, జూన్ 7 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో మోకుజారడంతో గాజుల నారాయణ గౌడ్ అనే గీత కార్మికుడు క్రింద పడి పోవడం వల్ల తీవ్ర గాయాల య్యాయి. వెంటనే అక్కడ ఉన్న తోటి గీతా కార్మికులు జన్నారం మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు చేసిన అనంతరం మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు నారాయణ గౌడ్ రెండు చేతులు మణికట్టు వద్ద విరిగినట్లు ధ్రువీకరించారు. పేద కుటుంబానికి చెందిన నారాయణ గౌడ్ కు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు మూల నారాయణ గౌడ్ లు కోరారు.

## అనంతసాగర్‌లో ఉచిత వైద్య శిబిరం



**- 150 మందికి ఆరోగ్య పరీక్షలు.. మందుల పంపిణీ**

**హసన్‌పర్తి, జూన్ 7(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రామంచ వెన్నెల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో సుమారు 150 మంది గ్రామస్థులకు వైద్యులు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెన్నెల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సేవా దృక్పథంతో శిబిరాన్ని నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు.

కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ అశ్రీత్ రెడ్డి, ఛాతీ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ శృతి రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ వికాస్‌రావు,హెడ్ నర్స్ మధు డంపి, నిర్వహణ బాధ్యులు గిన్నరపు రాజు, వంశీ, పరిపాలన విభాగానికి చెందిన సందీప్, గ్రామస్థులు, యువకులు, మహిళలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీ విజ్ఞాన వేదిక దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది : ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**భీమదేవరపల్లి జూన్ 07 ప్రజా జ్యోతి :** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు స్వగ్రామం వంగరలో నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక పీవీ విజ్ఞాన వేదిక అభివృద్ధి పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా ) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో పీవీ విజ్ఞాన వేదిక పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, పీవీ నర్సింహారావు వారసత్వాన్ని భావితరాలకు చేరవేసే విధంగా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీవీ విజ్ఞాన వేదికలో నిర్మిస్తున్న ఆడిటోరియం, సెమినార్ హాల్, ఫోటో గ్యాలరీ, ధ్యాన కేంద్రం, సైన్స్ మ్యూజియం పనులను పరిశీలించిన ఆయన, నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పీవీ జీవిత విశేషాలు, దేశానికి ఆయన అందించిన సేవలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న గ్యాలరీ సందర్శకులను ఆకట్టుకునేలా ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు సైన్స్ మ్యూజియం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వంగరను విద్యా, సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, పీవీ విజ్ఞాన వేదిక పూర్తయిన తర్వాత దేశం నలుమూలల నుంచి సందర్శకులు వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు

## విద్యుత్ షాక్‌తో రెండు ఆవులు మృతి

**- సుమారు 1 లక్ష 70వేల నష్టం - నష్టపరిహారం చెల్లించాలి**

**- సర్పంచ్ పొనగంటి ముత్తమ్మ**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 7 :** విద్యుత్ షాక్ తో రెండు ఆవులు మృతి చెంది సుమారు 1లక్ష 70 వేల నష్టం జరిగిన సంఘటన ఆలస్యంగా తెలిసింది. భూపాలపల్లి మండలం బావు సింగ్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీ పురం గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. బాధిత నిరుపేద రైతు దేదావత్ స్వామి, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం మేత కోసం గ్రామ సమీప పోలాల వద్దకు వెళ్లిన రెండు ఆవులు మేత మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ వైర్లను తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాయి.ఘటనలో తమకున్న విలువైన పశుసంపద కోల్పోయిన రైతు స్వామి కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న వారిని కలచివేసింది. నష్టపరిహారం చెల్లించాలి: సర్పంచ్ పొనగంటి ముత్తమ్మ నిరుపేద రైతు దేదావత్ స్వామి కి నష్టపరిహం చెల్లించాలని బావు సింగ్ పల్లి సర్పంచ్ పొనగంటి ముత్తమ్మ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు దేదావత్ స్వామి కి చెందిన రెండు ఆవులు విద్యుత్ షాక్ తో మృతి చెందడం తో విషయం తెలుసుకున్న సంఘటన స్థలానికి చేరుకొని రైతు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. రెండు ఆవుల మృతితో స్వామి కుటుంబం రోడ్డున పడిందని కావున పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు





**వర్ధన్నపేట, జూన్ 7,ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలోని 7వ డివిజన్‌కు చెందిన ఇలబెల్లి సురేందర్ (40) ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు ఆయనను హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన నివాసానికి చేరుకుని మృత దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.

అదేవిధంగా పట్టణంలోని 11వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాడిశెట్టి లక్ష్మణ్ అమ్మమ్మ పొడిశెట్టి వెంకటలక్ష్మి (95) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందిన విషయం తెలుసుకుని నాయకులు ఆమె నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సి పల్ కౌన్సిలర్లు తిరుపతి సురేష్, సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీరరాఘ వరావు, మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, పూజారి రఘు, సిలివేరు రాజ్‌కుమార్ యాదవ్, మాడిశెట్టి లక్ష్మణ్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, ఎలికట్టె యాకయ్య, ఇలబెల్లి ఆనందం, మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, పిట్టల రాజు, మల్లెపాక అనిల్, దీకొండ యుగంధర్ పాల్గొన్నారు.

# తెలంగాణ స్వరానికి తొలి గొంతుక..





**- మరుగునపడిన కమాలుద్దీన్ అహ్మద్**

**- ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను పార్లమెంట్‌లో వినిపించిన నాయకుడు..**

**- తగిన గుర్తింపుకు నోచుకోని తెలంగాణ ఉద్యమ యోధుడు**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 07, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమ చరిత్రలో కీలక పాత్ర పోషించిన దివంగత నాయకుడు ఎం. కమాలుద్దీన్ అహ్మద్ సేవలకు ఇప్పటికీ తగిన గుర్తింపు లభించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ప్రాంత ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనాన్ని దేశం దృష్టికి తీసుకెళ్లిన తొలి నాయకుల్లో ఆయన ఒకరిగా గుర్తింపు పొందారు. గ్రామీణ తెలంగాణలో పెరిగిన కమాలుద్దీన్ అహ్మద్ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని రాజకీయ జీవితమంతా వారి సంక్షేమానికే అంకితం చేశారు. 1962, 1967లో ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, అనంతరం వరంగల్--హన్మకొండ నియోజకవర్గం నుంచి ఎంపీగా సేవలందించారు. కేంద్రంలో సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, శ్రీరాంసాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి విశేష కృషి చేశారు. 1997లో లోక్‌సభలో జరిగిన చర్చల్లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఆయన గట్టిగా ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావానికి దాదాపు పదేళ్ల ముందే ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని జాతీయ స్థాయిలో వినిపించిన నాయకుడిగా నిలిచారు. అయితే అనంతర కాలంలో రాజకీయంగా ఒంటరితనాన్ని ఎదుర్కొన్న ఆయన క్రమంగా ప్రజా జీవితానికి దూరమయ్యారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో పాండిత్యం కలిగిన కమాలుద్దీన్ అహ్మద్ 2002--04 మధ్య సౌదీ అరేబియాకు భారత రాయబారిగా కూడా సేవలందించారు. 2018లో ఆయన మరణించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించకపోవడం పట్ల పలువురు ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన కమాలుద్దీన్ అహ్మద్‌కు ప్రభుత్వం తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొంటున్నారు.

## సహకార వ్యవస్థతో సామాజిక, ఆర్థిక మార్పులు సాధ్యం





**- ట్రైని ఐఏఎస్ అధికారులు**

**భీమదేవరపల్లి జూన్ 07 ప్రజా జ్యోతి :** ముల్కనూర్ నమూనా గ్రామీణాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని ఐఏఎస్ శిక్షణాధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీ లో శిక్షణ పొందుతున్న ఆరుగురు ఐఏఎస్ శిక్షణాధికారులు ఆదివారం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు, పరపతి సంఘాన్ని సందర్శించి సంఘం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన నిర్వాహక అధికారి (జీఎం) రామ్‌రెడ్డి సొసైటీ గురించి వారికి క్లుప్తంగా వివరించారు.ముల్కనూర్ సహకార సంఘం గత ఆరు దశాబ్దాలుగా రైతులు, గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధికి సేవలందిస్తోందని తెలిపారు. సభ్యులకు రుణ సదుపాయాలు, వ్యవసాయ సేవలు, బీమా పథకాలు, విత్తనోత్పత్తి, మార్కెటింగ్ కార్యక్రమాలు అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని వివరించారు. అనంతరం సంఘ ఉద్యోగులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ చరిత్ర, అభివృద్ధి ప్రస్థానం, వివిధ సేవలపై శిక్షణాధికారులకు వివరించారు. ఈ సందర్భంగా శిక్షణాధికారులు అడిగిన పలు ప్రశ్నలకు సంఘ అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ముల్కనూర్ సహకార సంఘం సామాజిక మూలధనాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక మార్పులకు దోహదపడుతోందని ఐఏఎస్ శిక్షణాధికారులు అభిప్రాయపడ్డారు. నిబద్ధత కలిగిన నాయకత్వం, పరస్పర విశ్వాసం, సభ్యుల భాగస్వామ్యంతో సహకార వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోందని కొనియాడారు. ముల్కనూర్ నమూనా నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం సంఘ ప్రధాన నిర్వాహక అధికారి రామ్‌రెడ్డి, రుణ విభాగాధిపతి రాజమౌళి ఐఏఎస్ శిక్షణాధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహాయ ప్రధాన నిర్వాహక అధికారి (ఏజీఎం) సతీష్, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు, రుణ విభాగాధిపతి రాజమౌళి, సంఘంలోని ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

**అండగా నిలిచిన మంత్రి సీతక్క**







**ములుగు జూన్ 07 (ప్రజాజ్యోతి):** ములుగు మండలంలోని పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన ఆగబోయిన నిరోష ఇటీవల వడదెబ్బతో మృతి చెందింది.ఆమె కుమారులు రిషి,అభి అనాథలయ్యారు. 2019లో తండ్రి శోభన్ సైతం మృతిచెందడంతో ఆ చిన్నారులు దిక్కులేనిస్థితిలో ఉన్నారు.వారిని పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదివారం పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున సహాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం జరిగేనా?

**- తహసీల్దార్ కార్యాలయంలో నెలల తరబడి పెండింగ్‌లో ఫైళ్లు - దరఖాస్తుదారుల ఆందోళన**



**ధర్మసాగర్, జూన్ 7 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రకాల దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంపై దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల స్థానిక తహసీల్దార్, మండల గిర్దావర్ బదిలీ కావడంతో కొత్త అధికారులు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిస్థితి ఏమవుతుందనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. భూమి సంబంధిత వ్యవహారాలు, వారసత్వ నమోదు, పట్టాదారు పాస్‌బుక్ మార్పులు, రెవెన్యూ ధ్రువపత్రాలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు దరఖాస్తుదారులు తమ ఫైళ్ల ఆచూకీ తెలియడం లేదని, కొన్ని ఫైళ్లు కనిపించడం లేదని కార్యాలయ సిబ్బంది తెలిపినట్లు పేర్కొంటున్నారు. అన్ని పత్రాలు సమర్పించి నెలల తరబడి ఎదురుచూస్తున్న తమకు, మళ్లీ కొత్తగా దరఖాస్తులు సిద్ధం చేయాలని చెబితే అదనపు సమయం, ఖర్చు భరించాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చిన అధికారులు పాత దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తారా, లేక మరింత కాలం పెండింగ్‌లో ఉంచుతారా అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ఫైళ్లను గుర్తించి త్వరగా పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. కొత్త అధికారులు ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## ప్లాస్టిక్ వాడకం గ్రామంలో నిషేధిస్తున్నాం

**గాంధీనగర్ గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న**







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించారు.అనంతరం గ్రామ సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ.. గాంధీనగర్ గ్రామంలోని యువకులు మహిళలు వివిధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నాయకులతో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించామని,గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తున్నామని గతంలోనే ప్రతిజ్ఞ చేశామని తెలిపారు. బాల్య వివాహ రహిత గ్రామంగా అధికారులు గుర్తించారని,ఆఉత్సాహంతో గ్రామంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తామన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్,వార్డు సభ్యులు మాలోత్ శంకర్,కూరాకుల సురేష్,రామావత్ సంధ్య బిక్షపతి,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బానోత్ వెంకన్న,కార్యదర్శి రమావత్ బిక్షపతి,ఆరోగ్య కమిటీ అధ్యక్షుడు ఐలయ్య, కార్యదర్శి వెంకన్న,వాటర్ కమిటీ అధ్యక్షుడు కిరణ్, విద్యాకమిటీ అధ్యక్షుడు బెల్లి సురేష్,పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బానోత్ ఖాసీం,గ్రామ పెద్దలు బానోత్ బాలు,లావుడ్య బాలు, కొంపెల్లి శ్రీను,పల్లె మల్లయ్య, బానోత్ జోగ్య,భూక్య రాజేందర్ లావుడ్య జింతు, తేజావత్ బన్ను,కొంపెల్లి అశోక్,బాలవికాస సంస్థ ప్రతినిధులు వినయ్,శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్ల స్వాధీనం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 07 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు, సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న నిషేధిత పొగాకు ఉత్పత్తులపై నిర్వహించిన తనిఖీలలో భాగంగా భూపాలపల్లి మండలం ఖాసింపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ వద్ద నుండి అంబర్ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.మొత్తం 6 సంచుల్లో, ఒక్కో సంచిలో 200 ప్యాకెట్ల చొప్పున మొత్తం 1,200 ప్యాకెట్లు లభించగా, వాటి విలువ సుమారు రూ.1,92,000గా అంచనా వేసారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లను పోలీస్ స్టేషన్ తరలించారు.నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచడం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## 10న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి : ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి జూన్ 07 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈ నెల 10న నిర్వహించే హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడిలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భూపాలపల్లి గడ్డపై టి.ఆర్.ఎస్ జెండా ఎగురవేత



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 7 :** తెలంగాణ రక్షణ సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల.కవితక్క ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో తెలంగాణ రక్షణ జెండా పండుగ కార్యక్రమం నరేష్ నేత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర అబ్జర్వర్ మేడల అభిలాష గౌడ్ పాల్గొన్నారు.. నరేష్ నేత మాట్లాడుతూ కవితక్క గారు ప్రకటించిన పాంచ జన్యం హామీలు వివరించడం జరిగింది. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి,వ్యవసాయం, సామాజిక న్యాయం గురించి మాట్లాడటం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ వల్లకొండ అజయ్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు సిద్దిక్.షేక్, బుర్ర వినోద్, గోవర్ధన్, సంతోష్ మరియు ఉద్యమ నాయకురాలు భారతమ్మ,పద్మ లత, యూత్ నాయకులు లడ్డు,సన్నీ, విద్యార్థి నాయకులు విగ్నేష్, శివ, హెచ్ ఎమ్ ఎస్ యూనియన్ నాయకులు చుక్క, రాజు, రాజకుమార్, అవినాష్, సిరాజ్, సునీల్, నరేష్ మరియు పెద్ద ఎత్తున స్థానికమహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం రమేష్ సేవలు చిరస్మరణీయం

**- మున్సిపల్ చైర్మన్ సారంగపాణి**



**వర్ధన్నపేట, జూన్ 7, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ శ్రీ రాం రమేష్ దశదిన కర్మ కార్యక్రమం స్థానిక ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి హాజరై శ్రీ రామ్ రమేష్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయన జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారని కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడి సామాజిక బాధ్యతతో వార్తలను అందించిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రమేష్ అకాల మరణం జర్నలిస్టు లోకానికి మాత్రమే కాకుండా వర్ధన్నపేట ప్రాంత ప్రజలకు కూడా తీరని లోటని అన్నారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చైర్మన్ సారంగపాణి, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి-రాజేందర్, వార్డు కౌన్సిలర్ నునవత్ కమిలి-కిమా నాయక్, బెజ్జం పాపరావు, కాంగ్రెస్ నాయకులు సమ్మెట సుధీర్ కుమార్, సోములు, లోడి, రమేష్, సురేష్, శ్రీను, మోతీలాల్, మంగ్య, నేతావత్ యాకన్న, బానోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై రాం రమేష్ సేవలను స్మరించుకున్నారు. చివరగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ పలువురు నివాళులర్పించారు.

## తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

భూదాన్ పోచంపల్లి, జూన్ 7 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో తాటి చెట్టుపై నుంచి జారిపడి ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ పోషణ కోసం ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి చెట్లు ఎక్కే గీత కార్మికుడు దుబ్బాక యాదయ్య శనివారం జరిగిన ప్రమాదంతో ఆసుపత్రి పాలయ్యాడు.



స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ముక్తాపూర్ గ్రామానికి చెందిన యాదయ్య కల్లు గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే శనివారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కిన అతడు ప్రమాదవశాత్తు జారి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన యాదయ్యను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వైద్య పరీక్షల్లో యాదయ్యకు రెండు పక్కటెముకలు విరిగి లోపలి అవయవాలను గుచ్చుకున్నట్లు వైద్యులు గుర్తించారు. అతని ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆసుపత్రి మంచంపై ఉండటంతో భార్యా పిల్లలు కన్నీటి పర్యంతమవుతున్నారు.

ఈ ఘటనతో ముక్తాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యాదయ్య త్వరగా కోలుకుని తిరిగి కుటుంబ సభ్యుల మధ్యకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్నేహితుల ఆర్థిక సహాయం

మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి): మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-2006 బ్యాచ్ కు చెందిన ముప్పిడి సుజాత భర్త కందుకూరి రాజు డయాలసిస్ తో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకుని ఆమె



స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం వేముల కొండకు వెళ్లి ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రాజశేఖర్, ఎడ్ల యాకు, బుంగపట్ల మహేష్ కడమంచి ధనుంజయ్, గొలుసుల శేఖర్, కందుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## జూలూరులో కాంగ్రెస్‌కు కొత్త జోష్.. నూతన గ్రామ కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి) మండలంలోని జూలూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన కమిటీని



కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

నూతన కమిటీ అధ్యక్షుడిగా ఒంటెద్దు వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా సిరిపాంగి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా సందెని బాలకృష్ణ, కోశాధికారిగా గంగాపురం శివ, మైనార్టీ కార్యదర్శిగా ఎండి చాంద్ పాషా ఎన్నికయ్యారు.

కమిటీ సభ్యులుగా దత్తాయిగూడెం శ్రీధర్, కమటి శరత్, కేతం నాగరాజు, మూటపురం ప్రభాకర్, చిలువేరు ఐలయ్య, సందిని అఖిల్, కొత్తపల్లి శ్రీనివాస్, గువ్వల నాగరాజు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఆత్మకూరు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ఎన్నిక

ఆత్మకూరు, జూన్ 7 (ప్రజాజ్యోతి) ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తనపై



విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మామిడి కవిత శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్స కుమార్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని మజ్జిగ నరేష్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌ల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# పల్లె నిద్ర చేస్తూ... ప్రజలతో మమేకమవుతూ...!

- 'జనంతో మాట - పల్లె బాట' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్
- వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ లు

మిర్యాలగూడ,జూన్ 07,( ప్రజాజ్యోతి ): తాను నాయకుణ్ణి కాదు.. సేవకుణ్ణి అని చెప్పుకుని.. ఆచరణలో చూపించే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా... నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు 'జనంతో మాట – పల్లె బాట' అనే వినూత్న కార్యక్రమానికి వేములపల్లి మండలంలో తనకు సెంటిమెంట్ గా అచ్చొచ్చిన అమనగల్లు గ్రామం నుండి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీకే రాజశేఖర్ రాజు లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి వారం రోజులలో ఐదు రోజులపాటు ఎమ్మెల్యే స్వయంగా గ్రామాలలో పర్యటించి, పల్లెనిద్ర చేసి గ్రామస్తులతో సుదీర్ఘంగా చర్చించి,ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. సేకరించిన





సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, సంక్షేమ పథకాలనుసమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ కార్యక్రమంఅనువుగా ఉంటుందన్నారు.కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టసుఖాలను సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జనంతో మాట – పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వారంలో ఐదు రోజులు జనం మధ్య ఉండేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. శనివారం రాత్రి ఆమనగల్లులో నాయకులు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పల్లెనిద్ర చేశారు. తమ సమస్యలు తెలుసుకునేందుకు తాము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి స్వయంగా తమ గ్రామానికి వచ్చి రాత్రి వేళల్లో తమతో ముచ్చటించి సమస్యలను తెలుసుకోవడం, నిద్రించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టటం పలువురికి ఆదర్శనీయమంటూ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లల సందీప్, ఉప సర్పంచ్ షాలెంరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోత్కూర్ - రాజన్న గూడెం రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో !

మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి): మోత్కూరు నుండి రాజన్న గూడెం వరకు ఉన్న అసంపూర్తి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలవుతున్న ఇక్కడ గెలిచిన శాసనసభ్యులు మందుల సామేలు మున్సిపాలిటీ ఎలక్షన్ల కోసం జెసిబిలు పెట్టి ట్రాక్టర్లతో పని మొదలు పెట్టి ఎలక్షన్లు ముగిసిన వెంటనే పనులు నిలిపివేశారు అని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి కాంగ్రెస్ నాయకులు సమస్యను తీసుకెళ్లిన నేటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈనెల 15వ తారీకు వరకు రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి ఏ ఈ మెంట స్వామి తెలపడంతో రాస్తారోకో విరమించారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ అధ్యక్షులు జంగ శీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, రైతు బంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ భయనీ పిచ్చయ్య , రాంపాక నాగయ్య, మూడో వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, ఎస్సీ, ఎస్టి, మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి, మండల మున్సిపాలిటీ నాయకులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, కూరెళ్ల పరమేష్, జంగ శివ, మొరిగాల శ్రీను, బొడిగ శ్రీను, వెంకన్న, డాక్టర్ కోక బిక్షం, చేతరాశి చంద్రయ్య, లోతుకుంట స్వామి, అన్నందాస్ విద్యాసాగర్, తాటి లక్ష్మణ్ , పొన్నెబోయిన మచ్చ గిరి, జంగ నరేష్ , కూరెళ్ళ రమేష్ , చుక్క అశోక్, దాసరి నరేష్, దాసరి నవీన్, కొంపెల్లి మల్లేష్, బొడిగ మల్లేష్, పసునూరి యాదయ్య, చెడిపల్లి ఆనందు, నాగరాజు , బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న, కలెక్టరేట్ ముందు జరిగే సిపిఐ ధర్నాని జయప్రదం చేయండి

### - జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న



ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 10న నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిర్వహించే ధర్నా కు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు పెరగక ముందే ఒక నెలలో ఆరుసార్లు డీజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలపై పెను భారం పడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు 74 రూపాయలు ఉన్నటువంటి పెట్రోల్ నేడు మూడంకల స్థాయిలో పెట్రో ధరలు పెరగడంతో రైతులపై, రవాణా వ్యవస్థ మీద భారం పడటంతోపాటు నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగినయన్నారు. అంతే కాకుండా అడుగుపిండి ఒక బస్తాకు 300 నుండి 400 రూపాయల వరకు పెరగడం వలన దాంతోపాటు డీజిల్ పెరగడం వలన గతం కంటే రైతులకు పెట్టుబడి ఎక్కువ పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాలు ఈ భారత దేశంలో సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు బ్రతికే ఒక భారంగా జీవనం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యూరియా యాప్ తీసుకొచ్చి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,యుద్ధ ప్రాతిపదిక పైన యూరియా యాప్ ని తొలగించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు బస్కా పరమేష్,మద్దిరాల వేణుగోపాల్ రెడ్డి,రోష మురళి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, హాకీ స్టిక్స్ పంపిణీ

చిట్యాల జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువజన మరియు క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత మార్చి 24న ప్రారంభమైన ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం ఆదివారం స్థానిక ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు గ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేశారు.


ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన జాతీయ క్రీడ అయిన హాకీకి సంబంధించిన శిక్షణా శిబిరాన్ని ఉరువడ్ల గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాకీలో అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం గర్వకారణమన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి,



జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ వేసవి శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ భానుశ్రీ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుధుడు, మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొలగోని నరసింహల హాకీ స్టిక్స్‌ను పంపిణీ చేశారు. అలాగే మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి క్రీడాకారులకు సాక్స్‌లను స్పాన్సర్ చేయగా, ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ ముగింపు వేడుకల్లో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, అగ్రికల్చర్ ఏఈఓ మందుగుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, మర్రి కల్పన, మర్రి సంధ్య తో పాటు సీనియర్ క్రీడాకారులు జనగాం స్వామి, గంగాపురం వెంకన్న, జలపాల రాము, రెండో వార్డు మెంబర్ స్వాతి శ్రీనివాస్, ఈర్ల గోపాల్, పట్లా జనార్ధన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిలిగొండ సాయిలుకు నివాళులు

మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు నిలిగొండ సాయిలు ఆదివారం ఉదయం మరణించడం జరిగింది. ఆయన పార్థివ దేహానికి పలువురు రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరితో పాటు కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ విభాగం అధ్యక్షుడు మారుపాకల బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు చేతరాశి అంజయ్య, యువత విభాగం మారుపాకల వెంకటేష్, మోత్కూరు శాఖ గ్రంథాలయం చైర్మన్ కోమటి మచ్చగిరి నివాళులర్పించారు. సాయిలు 25 సంవత్సరాలు పాటు విశ్వ భారతి పాఠశాలలో 30 సంవత్సరాలు హెడ్మాస్టర్ గా పనిచేసి ఎంతోమంది ఉపాధ్యాయులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన భౌతిక కాయంపై విశ్వభారతి పాఠశాల కాషాయం, తెలుపు రంగు దుస్తులను పరిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు అంబటి వెంకటేష్, చోళ్ళేటి సోమేశ్, పురుగుల శ్రీను, భైరబోయిన కార్తిక్, సైదులు, చోళ్ళేటి నరేష్, అనిల్ ఉపాధ్యాయ బృందం



బయ్యని రాజు, సజ్జనం మనోహర్, బిట్ల ఆనంద్, పురుగుల రాములు, దేవినేని అరవింద్ రాయుడు, పుట్ట వేణు, పెండ్యాల రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా బడిబాటతో విద్యా చైతన్యం

### పిల్లలందరూ పాఠశాలల్లో చేరాలని సర్పంచ్ పిలుపు

భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి) మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం "ఇంటింటా బడిబాట" కార్యక్రమాన్ని సర్పంచ్ దిరావత్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ పాఠశాల



వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిరావత్ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా చూడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఒక్క విద్యార్థి కూడా బడికి దూరంగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, జెడ్పీహెచ్ఎస్, పీఎస్ ప్రధానోపాధ్యాయులు గురునాథం, జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీ ఏదునోజు రాజనారాయణ, వార్డు సభ్యులు ఎర్ర విక్రమ్, కుమ్మరి బుచ్చిబాబు, మొగిలిపాక అనిత–సుధాకర్, మొగిలిపాక గోపాల్, ఉపాధ్యాయులు వందన, రవి, జెడ్పీహెచ్ఎస్, పీఎస్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో మాధవి కుటుంబానికి అండగా నిలిచిన 2009-10 బ్యాచ్ మిత్రులు

ఆత్మకూర్ ఎం జూన్ 7 (ప్రజాజ్యోతి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయిన రేగు మాధవి కుటుంబానికి 2009–10 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చి రూ.56,116 ఆర్థిక సహాయం అందజేశారు. మాధవి కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను




తెలుసుకున్న తోటి మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా నిలవడం ద్వారా స్నేహ బంధానికి నిదర్శనంగా నిలిచారు.

ఈ సందర్భంగా మాధవి కుటుంబ సభ్యులు సహాయం అందించిన ప్రతి మిత్రునికి కృతజ్ఞతలు తెలిపారు. స్నేహితుల సహకారం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో మల్లం నవీన్, బత్తిని ప్రదీప్, మక్తల అనిల్, తవిటి రాజు, కొంగరీ విద్యాసాగర్, సూరారం శ్రీకాంత్, జిట్ట నాగరాజు, బొడ్డు ప్రభాకర్, సుల్తాన్ సరిత, బొక్క హేమలత, రేగు మమత తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌పీ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియామకం

ఆత్మకూరు(ఎం), జూన్ 7 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియమితులయ్యారు.



ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ, పార్టీ రాజ్యాధికార భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియన్ ఆర్మీకి (అగ్నివీర్) ఎంపికైన సత్యశోధక్ విద్యార్థికి సత్కారం




**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 7**
భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికైనా సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి బాదాల వర్షిత్‌ను ఆదివారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శాలువా, ప్రత్యేక జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థి దేశ రక్షణ బాధ్యతలను స్వీకరించే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని, దేశసేవకు అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల మరియు దేశభక్తితో ముందుకు సాగితే ఏలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, దేశసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా సీఎం సహాయనిధి

● 5లక్షల ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )జూన్ 7**
నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజమాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. డిచ్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఫర్జానా బేగం అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందల్వాయి మండల బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్సై సుమలతో ఘన సన్మానం






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 7**
ఇందల్వాయి మండల బంజారా సేవా సంఘం నూతన సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమలత మేడంను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి యువత సంక్షేమ విద్య ప్రోత్సహం కోసం బంజారా సేవా సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ ఎస్ఐ సుమలత మేడం సమర్థవంతమైన విద్య నిర్వహణకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై సుమలత మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజల సహకార ఎంతో అవసరం అని అన్నారు. బంజారా సేవా సంఘం అందించిన సన్మానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం సభ్యులు తుకారం నాయక్ సోమల నాయక్ రవీందర్ నాయక్ బాల్య నాయక్ గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభం

● రహదారిపై కూలిన భారీ వృక్షాలు






**రుద్రూర్,జూన్ 7 (ప్రజా జ్యోతి):**
రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. లింగంపల్లి శివారులోని పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగాయి.అలాగే రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు కూలిపోవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కారణంగా మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.రోడ్డుపై చెట్లు పడిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో రహదారిపై కూలిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించి వాహనాల రాకపోకలను సజావుగా కొనసాగించారు. విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టారు.

## ప్రపంచ సైకిల్ దినోత్సవం

● "ఫిట్ ఇండియా మూవ్‌మెంట్" సైక్లింగ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 07. (ప్రజాజ్యోతి)**
ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో "హరిత భవిష్యత్తు కోసం సైక్లింగ్" అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ సైక్లింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు.భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సైక్లింగ్‌ను ప్రజల్లో ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సైక్లింగ్ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు పచ్చని పర్యావరణాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సూచించారు.దేశవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ అధికారులు , వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వి గిరి, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, , క్రీడా సంఘాల సభ్యులు , యువత తదితరులు పాల్గొన్నారు.





## ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలి



**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:**
బూత్ స్థాయిలో ఏజెంట్లు సైనికుల్లా పని చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. రూరల్ నియోజవర్గ పరిధిలోని 293 మంది కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు ూ×= పై డిచ్ పల్లి పరిధిలోని అమృత గార్డెన్ లో ఆదివారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షకులు నాగరాజు గౌడ్, దుర్గేష్ గౌడ్, బోయ నగేష్ లు ఏజెంట్లకు విస్తృత స్థాయిలో శిక్షణ కల్పించారు. ూ×= ప్రక్రియలో లోటుపాట్లు, విధివిధానాలు, ప్రక్రియ జరిగే తీరు, బూత్ లెవెల్ ఏజెంట్లకు గల విధులు, అధికారాలు, చట్టబద్ధ దరఖాస్తు తదితర అంశాలనుపై వివరించారు. వలస వెళ్లిన కుటుంబాలు, కొత్తగా వచ్చిన కుటుంబాల వివరాలను సేకరించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఓట్లను కొల్లగొట్టి గెలవాలని యత్నాలు చేస్తుందని ఆరోపించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించి, ఏ ఒక్క ఓటు కూడా పోకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు సమర్థవంతంగా పని చేయాలని, ూ×= ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఎర్రన్న, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్,బాల్ రాజు, మోపాల్ సాయరెడ్డి, నవీన్ గౌడ్, చిన్నారెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వాసు, శ్రీనివాస్, జలందర్ , కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి కుంటలో ముగ్గురు చిన్నారులు పడి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

●భీంగల్‌లో జరిగిన విషాద ఘటన బాధాకరం ●బాధిత కుటుంబాలకు 18000 ఆర్థిక సహాయం అందజేత ●ప్రమాదానికి కారణం అయిన నీటి కుంట పరిశీలన ●బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి







**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 7**
భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని లింబాద్రి గుట్ట వద్ద నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు చిన్నారులు శుక్రవారం ఆడుకోవడానికి వెళ్లి వారి గుడిసెల వెనుక ఉన్న కుంటలో పడి మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్నారులను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతమని పేర్కొంటూ వారిని ఓదార్చారు.ఈ ఘటనలో కుమార్తె, కుమారుడిని కోల్పోయిన ఓ తల్లి తీవ్ర మనోవేదనతో అదే కుంటలో దూకేందుకు ప్రయత్నించగా ఆమె కాలికి గాయమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే చికిత్సకు సంబంధించిన ఎలాంటి బిల్లులు తీసుకోవద్దని వైద్యులకు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, తహసీల్దార్ ఎంపీడీఓ,తదితర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా వారికి పక్కా ఇళ్లు మంజూరు చేసే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ప్రమాదానికి కారణం అయిన నీటి కుంటను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల ఇలాంటి విషాద ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సంబంధిత కుంట చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయడం లేదా అవసరమైతే కుంటను పూడ్చివేయడం వంటి చర్యలను పరిశీలించాలని అధికారులకు సూచించారు . వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఖర్చుల నిమిత్తం 18000 ఆర్థిక సహాయం అందజేశారు.

## క్యాసంపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతికి వీడ్కోలు

- గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన అధికారిణికి గ్రామ ప్రజల సన్మానం
- సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు
- నూతన సెక్రెటరీ చంద్రకళకు స్వాగతం పలికిన గ్రామ ప్రజలు








**కామారెడ్డి రూరల్, జూన్ 07 (ప్రజాజ్యోతి):**
కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామ పంచాయతీలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి బదిలీపై ఇతర గ్రామానికి వెళ్తున్న సందర్భంగా ఆదివారం గ్రామంలో ఘన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమె సేవలను స్మరించుకుంటూ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పంచాయతీ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్రవంతి గ్రామాభివృద్ధిని తన బాధ్యతగా భావించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పన్నుల వసూళ్లు, గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత వంటి అంశాల్లో ఆమె ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని తెలిపారు.అంతేకాకుండా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఓర్పుతో విని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఆమె పాత్ర ప్రశంసనీయమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో స్రవంతి చేసిన కృషి మరువలేనిదని గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ అభివృద్ధికి స్రవంతి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన అధికారిణిగా ఆమె నిలిచిపోయారని కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆమె చూపిన చొరవ గ్రామానికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పంచాయతీ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించిన అధికారిణిగా స్రవంతి గుర్తింపు పొందారని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పగలు రాత్రి అనే తేడా లేకుండా కృషి చేశారని కొనియాడారు. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆమె చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి స్రవంతి అందించిన సహకారం ఎంతో విలువైనదని తెలిపారు. మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుండేవారని చెప్పారు. గ్రామంలో మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు.గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, హరితహారం కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో స్రవంతి చూపిన అంకితభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరినీ కలుపుకొని పనిచేయడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు స్రవంతిని శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. జ్ఞాపికను బహూకరించి ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు భావోద్వేగానికి లోనై ఆమె సేవలను స్మరించుకున్నారు.వీడ్కోలు సభలో మాట్లాడిన స్రవంతి, క్యాసంపల్లి గ్రామ ప్రజలు తనకు అందించిన ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తుండిపోతాయని అన్నారు. గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల మద్దతుతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయగలిగానని పేర్కొన్నారు. తన పదవీకాలంలో అందరూ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బదిలీ అయినప్పటికీ క్యాసంపల్లి గ్రామంతో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా బదిలీపై క్యాసంపల్లి గ్రామానికి నూతనంగా వచ్చిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళను గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని చంద్రకళ తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, నూతన గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి స్రవంతికి గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.

## కోకాపేట మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం: మాట నిలబెట్టుకున్న గాలి అనిల్ కుమార్

**బాన్సువాడ ఆర్ సి జూన్ 7 ప్రజా జ్యోతి**
హైదరాబాద్, కోకాపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తెలిపారు. భవన నిర్మాణ పనులను ఆయన ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపు సమాజానికి ఆత్మగౌరవ చిహ్నంగా నిలిచే ఈ భవన నిర్మాణానికి ఇచ్చిన హామీని గాలి అనిల్ కుమార్ నిలబెట్టుకుంటూ పనులను వేగవంతంగా చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం పునాదుల కోసం గుంతలు తవ్వడం, బండరాళ్లను తొలగించడం, జేసీబీలతో స్థలాన్ని శుభ్రపరచడం, పిల్లర్ల నిర్మాణానికి అవసరమైన స్టీల్‌ను సైట్‌కు తరలించడం వంటి పనులు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు.మున్నూరు కాపు సమాజానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు ఒక్కో ఫ్లోర్ నిర్మాణ బాధ్యతను స్వీకరించి భవన నిర్మాణానికి సహకరించాలని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ పిలుపునిచ్చారు. పోటీతత్వంతో ముందుకు వచ్చి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అలాగే, ఈ భవనం నిర్మాణం మున్నూరు కాపుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి అయ్యేలా అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్లు అమరం శ్యామ్ కుమార్, డొంగ్గి శ్రీనివాస్, సరప్ శ్రీకాంత్, పత్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు. మున్నూరు కాపు సమాజ అభివృద్ధికి ఈ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# అడవుల రక్షణతోనే పచ్చని భవిష్యత్తు

● 6వ రోజుకు చేరిన అడవి పరిశుభ్రత ● పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: అధికారులు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
అడవులను కాపాడుకుంటూ, పర్యావరణాన్ని పరిరక్షించుకున్నప్పుడే భవిష్యత్ తరాలకు హరిత వాతావరణం అందుతుందని మెదక్ జిల్లా అటవీ అధికారులు అభిప్రాయపడ్డారు. 'ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సాపూర్ అటవీ పరిధిలో, 'స్వాన్' స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన అడవి పరిశుభ్రత కార్యక్రమం శనివారం నాటికి విజయవంతంగా ఆరో రోజుకు చేరింది. ప్లాస్టిక్ రహిత నర్సాపూర్ లక్ష్యంగా సాగుతున్న ఈ శ్రమదానాన్ని అధికారులు అభినందించారు. జిల్లా అటవీ అధికారి జోజి మార్గదర్శకత్వంలో, నర్సాపూర్ రేంజ్ అధికారి దివ్య నేతృత్వంలో జరిగిన ఈ క్లీన్-అప్ డ్రైవ్‌లో సుమారు 300 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు, అటవీ సిబ్బంది



పాల్గొన్నారు. అడవిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సిద్దిరామ్ సింగ్, పృథ్వీరాజ్, సెక్షన్ అధికారులు సాయిరామ్, మల్లేశం, ఓం ప్రకాష్, రాజమణి, శ్రీధర్, కలీముద్దీన్, బీట్ ఆఫీసర్లు, అర్బన్ పార్క్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది, మెదక్ జిల్లా రేంజ్ సిబ్బంది, స్వాన్ ఎన్జీఓ హైదరాబాద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి

● మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీ

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చడమే మున్సిపాలిటీ ప్రథమ కర్తవ్యంగా, వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మి అన్నారు. ఆదివారం 14వ వార్డు హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఆమె ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు అభిప్రాయపడ్డారు.



కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్లు సరళ ఆంజనేయులు గౌడ్, శ్రీకాంత్, సుధీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# యాత్రకు వెళ్లిన కుటుంబంపై దొంగల కన్ను

● తాళం వేసిన ఇల్లు టార్గెట్ ●లక్షన్నర నగదు, బంగారం మాయం!

తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 07:
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబంతో కలిసి తిరుపతి తీర్థయాత్రకు వెళ్లిన ఓ విద్యుత్ శాఖ ఉద్యోగి ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దొంగలు భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు అపహరించారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ విద్యుత్ శాఖలో లైన్‌మ్యాన్‌గా





పనిచేస్తున్న చంద్రమౌళి కుటుంబ సభ్యులతో కలిసి మే 29న తిరుపతికి వెళ్లారు. జూన్ 7 తెల్లవారుజామున ఇంటికి చేరుకున్న ఆయనకు ఇంటి తాళాలు పగులగొట్టిన దృశ్యం కనిపించింది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బెడ్‌రూమ్‌లలోని బీరువాలు తెరిచి సామగ్రి చిందరవందరగా పడివుండటంతో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దొంగలు సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, ల్యాప్‌టాప్‌తో పాటు రూ. 1.50 లక్షల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. సీఐ వెంకటరాజా గౌడ్, ఎస్ఐ యాదగిరి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఇంటిని ఎక్కువ రోజులు ఖాళీగా ఉంచే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో భద్రపరచవద్దని సూచించారు. అలాగే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానాస్పద వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి

● రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యుడు తడక లింగమూర్తి

చేర్యాల జూన్7 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా నూతనంగా నియమితులైన తడక లింగమూర్తిని ఆదివారం స్థానిక వైశ్యభవనంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.



చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సంఘం నాయకులు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన తడక లింగమూర్తికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం భవిష్యత్తులో మరింత బలోపేతం కావాలని, సమాజ సేవలో సంఘం ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్యవైశ్యుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తడకలింగమూర్తి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగపల్లి వెంకటేశం, మంచాల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తెరాల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు అయిత రవీందర్, పిఆర్ఓ శేరి బాలనారాయణ,మహిళా విభాగం అధ్యక్షురాలు తోట పద్మ,ఆవోపా అధ్యక్షులు గందె నర్సింహులు, కార్యదర్శి తోట పరమేశ్వర్, కిరాణ వర్తక సంఘం ఉపాధ్యక్షులు మంకాల రాజు, ప్రధాన కార్యదర్శి అయిత లింగం, బచ్చు రమేష్, సంఘం సభ్యులు యాంసాని లక్ష్మణ్, పిన్న వీరమల్లయ్య, నాళ్ల లక్ష్మణ్, దిడిగం నర్సింహులు, పెద్ది రమేష్, పెద్ది అంజయ్య, యాంసాని కృష్ణమూర్తి, నీల బాలరాజు, పిన్న మౌళిమంచాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సే హరీష్ రావు తపన

● మెట్పల్లి సర్పంచ్ తిరుపతిరెడ్డి ● ఘనంగా పోచమ్మ బోనాలు
● హాజరైన బిఆర్ఎస్ నేత చల్ల శ్రీనివాస్ రెడ్డి

చిన్నకోడూరు, జూన్07, (ప్రజాజ్యోతి):
చిన్నకోడూరు ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని మెట్పల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. మెట్పల్లి గ్రామంలో పోచమ్మ బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సరైన కాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి అన్నదాతలు ఆనందంగా ఉండాలని, ఎలాంటి రోగాలు ప్రబలకుండా ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మాజీ మంత్రి హరీష్ రావు కృషితో రంగనాయక సాగర్ నిర్మాణం పూర్తయిందని తద్వారా ఈ ప్రాంత రైతులందరూ ఆనందంగా ఉన్నారని తిరుపతిరెడ్డి తెలిపారు. హరీష్ రావు అంటేనే రైతు పక్షపాతి అని రైతుల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి హరీష్ రావు అన్నారు.

# "సామరస్య పరిష్కారమే శాశ్వత పరిష్కారం"

● జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
● సత్వర న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక - ఎస్పీ డివి శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 07 :
ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో న్యాయం అందించేందుకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ అదాలత్‌ను మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన నిర్వ హించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల పెండింగ్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ వివాదాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్క రించుకునే అవకాశం ఉందని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం లభించడంతో పాటు సమయం, ధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను సామరస్య పూర్వకంగా ముగించేం దుకు ఇది మంచి అవకాశమని తెలిపారు. ప్రజలు తమ కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాల త్‌లో పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు.జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియో గించుకుని పరస్పర అవగాహనతో తమ వివాదాలను ముగించు కోవాలని ఎస్పీ కోరారు.

## కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ

# ఈవోగా కట్ట సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

● భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తాం: ఈవో సుధాకర్ రెడ్డి

కొమురవెల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి):-
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారిగా కట్ట సుధాకర్ రెడ్డి ఈరోజు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కార్యనిర్వాహణాధికారి కృష్ణ ప్రసాద్ వరంగల్ ఉప కమిషనర్ (డీసీ)గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుధాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను గతంలో బాసర దేవాలయం, నాచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, కీసర దేవాలయాల్లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి క్షేత్రంలో సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేకంగా



కృషి చేస్తానని, ప్రతి దేవాలయానికి భక్తులే ముఖ్యమని పేర్కొన్నారు. సంక్రాంతి నుంచి ఉగాది వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకునేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్‌లో నూతన బస్ షెల్టర్ ప్రారంభం

● ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ● దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 7, (ప్రజా జ్యోతి ) :
మండల పరిధిలోని అల్వాల మధిర గ్రామమైన రాంనగర్ లో ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్మించిన నూతన అధునాతన బస్ షెల్టర్‌ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం










గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని, కుర్మ సంఘం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణంతో ప్రయాణికులు ఎండ, వర్షం నుండి రక్షణ పొందడమే కాకుండా సౌకర్యవంతంగా బస్సుల కోసం వేచి ఉండే అవకాశం కలుగుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం

● మహిళల ఆరోగ్య సంరక్షణకే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ● మెదక్ ఎంపీ రఘునందన్ రావు

దుబ్బాక ప్రతినిధి జూన్ 07 (ప్రజా జ్యోతి)
ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన లేక చివరి దశలో క్యాన్సర్ను గుర్తించడం వల్ల వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. క్యాన్సర్ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే, చికిత్స తేలికవుతుందని, క్యాన్సర్ పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివారం దుబ్బాక 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో బీడీఎల్ సౌజన్యంతో రూ. 1 కోటి రూపాయలతో శిశిర హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ బస్సును దుబ్బాక పురపాలిక చైర్పర్సన్ శ్రీరామ్ సంగీతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వస్తున్నాయని, వాటిని చివరి దశలో గుర్తించడంతో వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర





మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో ప్రతి వారం మహిళలందరికీ ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం మరో బస్సును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశిర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సింధు మాధవనేని, శ్రవణ్ తేజ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ, భాజపా జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా దిశా కమిటీ సభ్యులు సుంకోజి ప్రవీణ్, బాజప రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, బాజాప శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.







## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**– మండల అధ్యక్షుడిగా మహేందర్, కార్యదర్శిగా రాజు**





**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చనువల్లి గ్రామానికి చెందిన మహేందర్‌ను, ప్రధాన కార్యదర్శిగా కౌకుంట్ల గ్రామానికి చెందిన రాజును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మహిళా కన్వీనర్లుగా ఉషారాణి, భారతిలను ఎంపిక చేయగా, 12 మంది సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా అమల్లోకి వచ్చిందన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు నాయకులు పార్లమెంట్‌లో పోరాడి చట్టాన్ని సాధించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఆన్‌లైన్ హాజరు, ఫొటో నమోదు వంటి విధానాల వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికులపైనే ఉందని, పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ చేవెళ్ల మండల కన్వీనర్ జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు, శ్రీనివాస్, అంజనేయులు, వెంకటేష్, రామచంద్రయ్య, కిష్టయ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేశాకే కోహెడ మార్కెట్ పనులు ప్రారంభించాలి

**– బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు డిమాండ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కోహెడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతల పెట్టిన ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న స్థానిక రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి వారికి చట్టబద్ధమైన పరిహారం చెల్లించిన తర్వాతనే అక్కడ ఎలాంటి నిర్మాణ పనులైనా చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కోహెడ భూ బాధితులు, బాధిత రైతు కుటుంబాలతో కలిసి ఆయన విస్తృత స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఆయన మీడియా ముఖంగా సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడాన్ని బీజేపీ వ్యతిరేకించడం లేదు. కానీ,అభివృద్ధి పేరుతో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అన్నదాతల పొట్ట కొట్టడం, వారి భూములను బలవంతంగా లాక్కోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. కోహెడలో రైతుల ఆందోళనలను అణచివేయడానికి భారీగా పోలీసులను మోహరించి, జేసీబీలతో భూములను చదును చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోంది. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రైతులను, వృద్ధులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, నష్టపరిహారం చెల్లించకుండా భూమిని గుంజుకోవడం ఏంటి? బాధితులుగా మారిన అసలైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి, ప్రస్తుత ఓపెన్ మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు చెల్లించాలి లేదా భూమికి భూమి కేటాయించి రైతులకు పూర్తి భరోసా ఇవ్వాలి. భూమిని ఇచ్చిన రైతులకు ఎకరానికి 600గజాల చొప్పున స్థలాన్ని కేటాయించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కోహెడ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులకు న్యాయబద్ధమైన పరిహారం, పునరావాసం దక్కేంత వరకు భారతీయ జనతా పార్టీ బాధితుల పక్షాన నిలబడి క్షేత్రస్థాయి పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నోముల దయానంద గౌడ్,అందెలా శ్రీరాములు యాదవ్, పోరెడ్డి అర్జున్ రెడ్డి,కొత్త రాంరెడ్డి,ఎలిమినేటి నరసింహా రెడ్డి,కాందాల బల్దేవ్ రెడ్డి, కొండ్రు పురుషోత్తం, బసరాజు సురేష్, కోలన్ రవీందర్ రెడ్డి, కరాడీ అనిల్, బాచ్చిగాళ్ళ రమేష్, నందగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం

**– నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్**



**అల్వాల్ , జూన్ 7 (ప్రజా జ్యోతి) :** 195 కనాజిగూడ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలకు తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గాయత్రి నగర్ కాలనీని ఆదర్శవంతమైన కాలనీలలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు నివాసితులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గాయత్రి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు మల్లిక, ఉపాధ్యక్షుడు వి.పి. విజయ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సంయుక్త కార్యదర్శి జె.ఎస్. అనిత, ఖజాంచి మహేష్లను మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కాలనీ ప్రజల సహకారంతో సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళీ గౌడ్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి తమ మద్దతు ప్రకటించారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో గాయత్రి నగర్ కాలనీ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోడి పందాల స్థావరంపై ఎస్ఓటీ పోలీసుల దాడులు





- 8 మంది నిందితులు అరెస్టు
- సెల్ ఫోన్లు, నగదు, కారు, బైకులు స్వాధీనం
- కోళ్లు, కోడి కత్తులు సీజ్ చేసిన పోలీసులు
- శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుర్జుగడ్డ తండాలో ఘటన

**రాజేంద్రనగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు నిర్వహిస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్జు గడ్డ తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బుర్జుగడ్డ తాండలో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారని పక్క సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన స్థలంలో నుంచి రూ.9,920 వేల నగదు, పందాలకు ఉపయోగిస్తున్న కోళు,, కోడి కత్తులు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు నిర్వహిస్తున్న ప్రధాని నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులు కూకట్ పల్లికి చెందిన హరికృష్ణ, శంషాబాద్, సంఘీగూడకు చెందిన వర్మ, పెద్దగోల్కోండ గ్రామానికి చెందిన వంశీకృష్ణ, పాలమాకుల గ్రామానికి చెందిన పల్గామ్ రామ్ బాబు,హెచ్ఎంటీ కాలనీ, మీయాపూర్కు చెందిన సోమరాజు, మీయాపూర్కు చెందిన భారత్, జెడ్చర్ల ఎక్వయిపల్లి గ్రామానికి చెందిన సంజీవ్ రెడ్డి, గండిగూడ గ్రామానికి చెందిన కట్టా దుర్గా ప్రసాద్, పెద్దషాపూర్ గ్రామానికి చెందిన నందు, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న 9920 నగదు, 11 కోళ్లు, మూడు త్రీ వీల్లర్లు (టిఎస్ఇటి-1398), ఫోర్ వీల్లర్ కారు(టిఎస్-07 జీసీ- 1471), మొబైల్ ఫోన్స్-08, విలువ రూ.80 వేలు, మొత్తం విలువ 5,82,320లు ఉంటుందని అంచనా వేశారు. అక్రమ జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## బండరావిరాల ఎకో టౌన్ (డంపింగ్ యార్డ్)

# ప్రాజెక్ట్ కుట్రలను రద్దు చేయాలి

**– జీవో నెంబర్ 20 తక్షణమే ఉపసంహరించుకోవాలి – రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దు**

**– బండరావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ డిమాండ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండరావిరాల గ్రామంలో రాబోతున్న ఎకో టౌన్ (డంపింగ్ యార్డ్) ప్రాజెక్ట్ గురించి శనివారం కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వాస్తవ పరిస్థితులను అక్కడ ప్రజలకు జరుగుతున్న నష్టాలను సీఎం దృష్టికి తీసుకు వెళ్లకుండా వాస్తవాలను దాచి పెట్టడం పట్ల బండరావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్,గ్రామ ప్రజాప్రతినిధులు,ప్రజల తరపున తీవ్రంగా ఖండించారు.?సభలో ఎమ్మెల్యే తమ గ్రామం పేరు ప్రస్తావించకుండా ఇదంతా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనంటూ తేలికగా మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని సర్పంచ్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ఖచ్చితంగా బండరావిరాల గ్రామంలోని సర్వే నెంబర్ 268 లో ఏకంగా 494 ఎకరాల భారీ విస్తీర్ణంలో వస్తోందని అధికారిక ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రజలపై ప్రేమ ఉంటే, ముఖ్యమంత్రి పక్కనే ఉన్న ఆ వేదికపైనే ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని ఎందుకు డిమాండ్ చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎమ్మెల్యే సభలో మాట్లాడుతూ ఇంకా ఏమీ కాలేదు, మీరెవ్వరూ అధైర్యపడకండి అని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సభ ప్రారంభం కావడానికి కేవలం రెండు మూడు గంటల ముందే,సభ జరిగే స్థలానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న బండరావిరాల ప్రతిపాదిత స్థలానికి టీజీఐఐసీ అధికారులు దొంగచాటుగా వచ్చారని విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ విషయం తెలుసుకుని చిన్నరావిరాల గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలంతా కలిసి అధికారులను సంప్రదించి మాట్లాడదామని వస్తున్నారని తెలిసి,ఆ అధికారులు ప్రజలను చూసి దొడ్డి దారి నుంచి పారిపోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు.?ప్రభుత్వం నుండి అధికారికంగా జీవో నంబర్ 20 ని చేతిలో పెట్టుకుని,జపాన్ కిటాక్యుష సంస్థతో ముఖ్యమంత్రి ఒప్పందాలు చేసుకున్న ఫోటోలు స్పష్టంగా కనిపిస్తుంటే, ఇంకా ఏమీ కాలేదని దొంగచాటుగా లో వ్యవహారాలు నడపడం ముమ్మాటికీ ప్రజలను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండరావిరాల గ్రామ ప్రజలు ఇప్పటికే గత కొన్నేళ్లుగా ఇక్కడ ఉన్న క్రషర్ల వల్ల వచ్చే విపరీతమైన కాలుష్యం, ధూళి,శబ్దాలతో నరకం చూస్తున్నారని, శ్వాసకోశ వ్యాధులతో మా పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఇలాంటి పరిస్థితులలో మళ్లీ మా కళ్లు కప్పి,మా 494 ఎకరాల భూముల్లో హైదరాబాద్ మురికి చెత్తనంతా ఇక్కడకు తీసుకువచ్చి పోయాలని చూడటం ఎంతవరకు న్యాయమని,ఈ వివాదాస్పద ప్రాజెక్ట్ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మౌనం వహించడం వెనుక ఉన్న మర్మం ఏంటో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు.?ఇది ఎలాంటి రాజకీయ కుట్ర కాదు,మా ఊరి మనుగడ సమస్య కాబట్టి,ఎమ్మెల్యే కు చట్టంపై పూర్తి అవగాహన ఉంది కాబట్టి, మీరు నిజాయితీగా ఈ ప్రాజెక్టును ఆపాలనుకుంటే వెంటనే ఆ జీవో నెంబర్ 20ని రద్దు చేయించాలని కోరారు. ఒకవేళ ఈ ప్రాంత ప్రజల కోసం పోరాడి మీకు మంత్రి పదవి రాకపోతే,ఈ 15 గ్రామాల ప్రజలమంతా మీ వెనుక నిలబడి కొట్లాడి అయినా మీకు మంత్రి పదవి వచ్చేలా చేస్తాము తప్ప,దయచేసి రాజకీయ ప్రయోజనాల కోసం మా గ్రామాలను ముంచకండి అని హితవు పలికారు. ఈ జీవో రద్దు అయ్యే వరకు బండరావిరాల ఉమ్మడి 15 గ్రామాల ప్రజలమంతా పార్టీలకతీతంగా రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్, యువ నాయకులు గుండ్ల సతీష్ యాదవ్,ఏర్పుల నరేష్,ఒంగూరి రమేష్, కొత్త శ్రీకాంత్ గౌడ్, నేమురగోముల కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీసుల అప్రమత్తతతో తప్పిపోయిన బాలుడు క్షేమంగా ఆచూకీ

**– ఐదు రోజుల నిరంతర శ్రమ ఫలితం.. తల్లికి అప్పగించిన 7 ఏళ్ల మణికంఠ**



**అల్వాల్, జూన్ 7 (ప్రజా జ్యోతి) :** అల్వాల్ పోలీసుల అప్రమత్తత, నిరంతర కృషి ఫలితంగా తప్పిపోయిన 7 సంవత్సరాల బాలుడిని సురక్షితంగా గుర్తించి అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనలో పోలీసుల అంకితభావం, వేగవంతమైన చర్యలు మరోసారి ప్రజల ప్రశంసలను అందుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే, బొల్లారం బజార్ ప్రాంతానికి చెందిన వై. మణికంఠ (7) అనే బాలుడు 2026 మే 31న ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. బాలుడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై అల్వాల్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌ను అల్వాల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రశాంత్ పర్యవేక్షణలో నిర్వహించారు. బాలుడిని గుర్తించేందుకు పోలీసులు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో సమాచారం సేకరిస్తూ నిరంతర అన్వేషణ కొనసాగించారు. ఈ క్రమంలో ఎస్ఐ దేవేందర్ మరియు పీసీ సుధాకర్ విశేష కృషి చేసి బాలుడి ఆచూకీ కనుగొనడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే బండం బావి ప్రాంతానికి చెందిన స్థానిక నివాసి శ్రీ కార్తిక్ అందించిన విలువైన సమాచారం పోలీసులకు ఎంతో ఉపయోగపడింది. ఆయన అందించిన సమాచారం ఆధారంగా పోలీసులు బాలుడి జాడను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టారు. చివరకు, ఐదు రోజుల పాటు సాగిన నిరంతర అన్వేషణ అనంతరం 2026 జూన్ 7న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద బాలుడు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు బాలుడిని సురక్షితంగా తమ ఆధీనంలోకి తీసుకుని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. పోలీసుల సమాచారం ప్రకారం, బాలుడు క్షేమంగా ఉండటమే కాకుండా ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం అవసరమైన చట్టపరమైన, పరిపాలనా ప్రక్రియలను పూర్తి చేసి బాలుడిని అతని తల్లికి అప్పగించారు. తన కుమారుడు క్షేమంగా తిరిగి రావడంతో తల్లి ఆనందం వ్యక్తం చేస్తూ అల్వాల్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, బాలుడి కోసం రాత్రింబవళ్లు శ్రమించి, ఎలాంటి నిరాశకు లోనుకాకుండా అన్వేషణ కొనసాగించిన అల్వాల్ పోలీసుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి సమయస్ఫూర్తి, అంకితభావం వల్లే తమ కుమారుడు క్షేమంగా తిరిగి వచ్చాడని అన్నారు. అల్వాల్ పోలీసుల ఈ విజయవంతమైన చర్య చిన్నారుల భద్రత, సంక్షేమం పట్ల వారు చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ప్రజల సహకారంతో పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేస్తూ సమాజంలో భద్రతా వాతావరణాన్ని బలోపేతం చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన ద్వారా చిన్నారులు కనిపించకుండా పోయిన సందర్భాల్లో తక్షణమే పోలీసులకు సమాచారం అందించడం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది. ప్రజల సహకారం, పోలీసుల పట్టుదల కలిసివస్తే ఎలాంటి క్లిష్ట పరిస్థితులనైనా విజయవంతంగా అధిగమించవచ్చని ఈ సంఘటన నిరూపించింది.

## ధరల పెరుగుదలపై 10న కలెక్టరేట్ ముట్టడి

**సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి) :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 10న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీజేపీ పాలనలో సామాన్య ప్రజల జీవితం భారంగా మారిందన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు పప్పులు, నూనెలు, కూరగాయలు వంటి పనులు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని, ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు తగ్గిపోతోందని అన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ సరుకులు అందించాలని, నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఈ నెల 10న జరిగే ధర్నాలో పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జంగయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కె.రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఎండీ మక్బూల్, వడ్ల మంజుల, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లె నా పైలెట్ పుట్టిన రోజు వేడుకలు



**కోటపల్లి జూన్ 07(ప్రజా జ్యోతి) :** తాండూర్ మాజీ శాసన సభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కోటపల్లి మండల కేంద్రంలో అలాగే ఆయా గ్రామాల్లో కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు రాబోయే రోజుల్లో రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచేది కాయం అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖలో పనిచేయడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటివరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినవి రోహిత్ రెడ్డి హయాంలో జరిగినవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకరికొకరు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. రోహిత్ రెడ్డికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుష ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, రైతుబంధు మాజీ అధ్యక్షులు మల్లేశం, ఇందోల్ మాజీ సర్పంచ్ రామచందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, అనిల్,సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు మసీ, రత్నయ్య, చంద్రశేఖర్, దిలీప్, ఉదయ్ కుమార్, నసీం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ కింద పడి వ్యక్తి మృతి



**బషీరాబాద్ జూన్ 07 ప్రజా జ్యోతి :** ట్రైన్ కిందపడి వ్యక్తి మరణించాడు అని రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి అందజా 10:00 గంటలకు ముందు గుర్తు తెలియని వ్యక్తి వయస్సు 40-45 వైఆర్ఎస్, కెయం. నెంబర్ 55/21 వద్ద, మంతటి – బషీరాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాజధాని ఎక్స్ప్రెస్ ట్రైన్ క్రింద పడి చనిపోయాడని రైల్వే పోలీస్ తెలిపారు.

## మరో రెండు వారాలు హైడ్రా ప్రజావాణికి విరామం

**– జూన్ 22వ తేదీనుంచి కొనసాగుతుందన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**రాజేంద్రనగర్, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీతో పాటు 15వ తేదీన రద్దు చేసినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ ఫిర్యాదులు క్లియర్ చేసే క్రమంలో మే 11వ తేదీ నుంచి 4 సోమవారాలు ప్రజావాణికి విరామం ఇచ్చిన విషయం విధితమే. వాస్తవానికి ఈ నెల 8వ తేదీన ప్రజావాణి పునః ప్రారంభం కావాల్సి ఉన్నా.. ఇంకా ముఖ్యమైన ఫిర్యాదులను పరిష్కరించాల్సి ఉన్నందున గడువును మరో రెండు వారాలు పెంచినట్టు తెలిపారు. జూన్ 22వ తేదీ నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా ఉంటుందని హైడ్రా కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్యాంక్రియా టైటిస్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి) :** ప్యాంక్రియా టైటిస్ ను నిర్లక్ష్యం చేయవద్దని హయత్ నగర్ నీలాద్రి హాస్పటల్ చైర్మన్ జితేందర్ రెడ్డి అన్నారు. తీవ్రమైన కడుపు నొప్పి ప్యాంక్రియాటైటిస్ లక్షణాలు కావచ్చు అన్నారు. పై కడుపులో తీవ్రమైన నొప్పి రావడం, నొప్పి వెన్ను వరకు వ్యాపించడం, జ్వరం వికారం వాంతులు, తిన్న తర్వాత నొప్పి పెరగడం దీని ప్రధాన లక్షణం అన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స తీసుకోవడం ముఖ్యమన్నారు. హయత్ నగర్ నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ రెడ్డి అందుబాటులో ఉంటారన్నారు. హయత్ నగర్ నీలాద్రి ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సైనిక ఉద్యోగాల సాధనలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ప్రభంజనం

### ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ లో 193 మంది ఎంపిక

కరీంనగర్ టౌన్,జూన్ 7( ప్రజాజ్యోతి )

ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు సైనిక ఉద్యోగాల సాధనలో మరోసారి అద్భుత ఫలితాలు సాధించారని సంస్థ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు. గత నెల మే 30న విడుదలైన ఇండియన్ ఆర్మీ ఫలితాల్లో అకాడమీకి చెందిన 193 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉద్యోగాలు సాధించినట్లు వెల్లడించారు.

అగ్నివీర్ జనరల్ డ్యూటీ విభాగంలో 157 మంది, అగ్నివీర్ టెక్నికల్



విభాగంలో 17 మంది, అగ్నివీర్ ట్రేడ్స్మన్ విభాగంలో 14 మంది, అగ్నివీర్ క్లర్క్ విభాగంలో ఒకరు, ఎయిర్ఫోర్స్లో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎయిర్ఫోర్స్లో జె శన్ముఖ్ సాయి రాజ్, ఎ. చరణ్ తేజ్, ఎస్. శ్రీజ, పి. మధుమితలు ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న ఎంపిక విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో అకాడమీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రశ్నాపత్రాల సరళి, కఠినతా స్థాయిలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రాండ్ టెస్టుల ద్వారా విద్యార్థుల లోపాలను గుర్తించి సరిదిద్దుతున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థికి స్పష్టమైన లక్ష్యం ఉండాలని, దానిని సాధించేందుకు నిరంతర కృషి అవసరమని సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ శారీరక, మానసిక శిక్షణ అందించడం వల్లే వారు రాత పరీక్షలు, శారీరక పరీక్షల్లో విజయాలు సాధి స్తున్నారని తెలిపారు.

## బడిబాటతో విద్యా వెలుగులు - ప్రతి చిన్నారి పాఠశాలకు చేరాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం

ముస్తాబాద్, జూన్ 7 ( ప్రజా జ్యోతి ):

మోర్రపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాల వయస్సు గల పిల్లలను గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన



కల్పించారు. విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ , గ్రామ సర్పంచ్ శ్రీ భూక్యా రాజు నాయక్, ఉపసర్పంచ్ బాధవత్ రవికుమార్, వార్డు సభ్యులు భూక్య మధు, పాఠశాల కమిటీ చైర్పర్సన్ భూక్య అనిత, కార్యదర్శి రాము తో పాటు గ్రామ పెద్దలు పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించారు.

## పెద్దమ్మ గుడి వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

ఇల్లంతకుంట జూన్ 7(ప్రజజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామనికి కరీంనగర్ వన్ డిపోనుండి నడిచే కరీంనగర్ పెద్దలింగపూర్ ఆర్టీసీ బస్సును పెద్దమ్మ గుడి వరకు పునరుద్ధరించాలని స్థానిక సర్పంచ్ గన్నారం వసంత పాలకవర్గం తో కలిసి ఆదివారం రోజు కరీంనగర్ డిపో 1మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా



సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ పెద్దలింగాపురం గ్రామంలోకి కరీంనగర్ డిపో 1 బస్సు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం బస్టాండ్ వరకు నడిచేదని, ప్రస్తుతం గ్రామంలోకి రాకుండా, ఊరుకు పక్కన ఉన్న పెట్రోల్ బంక్ రోడ్డు మీదుగా నడుపుతుండడంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు గ్రామంలో నుండి పెట్రోల్ బంక్ వరకు వచ్చి బస్సు ఎక్కాలంటే వికలాంగులు, వృద్ధులు ఇతరులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పెద్దమ్మ గుడి వరకు బస్సు ను పునరుద్ధించాలని కోరుతూ కరీంనగర్ డిపో1 మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడంతో రూట్ మ్యాప్ చేయించి తప్పకుండా బస్సును పునరుద్దిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, వార్డు సభ్యులు విజయ, రాణి రవి, ,లక్ష్మి అనిల్ కుమార్ ,రజనీకాంత్ ,శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లంతకుంట జూన్ 7(ప్రజజ్యోతి)

జన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో నీ హైస్కూల్ లో 2005 2006 బ్యాచ్ కు చెందిన ఎస్ ఎస్ సి పూర్వ



విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు . కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కె రాజయ్య, పి శివకుమార్, ఐ రవీందర్ రెడ్డి ,ఎ కిషన్, జయసేనా రెడ్డి,పూర్వ విద్యార్థులతోపాటు గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ,ఉమాశరత్ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

- జూన్ 18న 'చలో హైదరాబాద్' ను విజయవంతం చేయండి
- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

కరీంనగర్ టౌన్,జూన్ 7 (ప్రజాజ్యోతి )

కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" మహాసభను విజయవంతం చేయాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (BAI) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు వేముల సత్యమూర్తి, మాజీ రాష్ట్ర చైర్మన్లు బి. సుగుణాకర్ రావు, కటుకూరి దేవేందర్ రెడ్డి, యూ. సురేందర్, రాష్ట్ర సలహాదారు కె. ప్రభాకర్ రెడ్డి, జనగామ సెంటర్ మాజీ చైర్మన్ ఇమ్మడి దేవేందర్ రెడ్డి, కరీంనగర్ సెంటర్ చైర్మన్ వి. జితేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1941లో స్థాపించబడిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా




దేశంలోని అత్యంత పురాతన నిర్మాణ రంగ సంస్థలలో ఒకటిగా గత 85 ఏళ్లుగా కాంట్రాక్టర్ల హక్కుల పరిరక్షణకు, నిర్మాణ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో డ్రెయినేజీ పనుల నుంచి డ్యామ్‌ల నిర్మాణం వరకు అనేక ప్రాజెక్టులను చేపట్టిన కాంట్రాక్టర్లు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేయడం, చెల్లింపులపై స్పష్టత లేకపోవడం వల్ల కాంట్రాక్టర్లు, వారి కుటుంబాలు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత గల పనులను కొనసాగించి, అవసరం లేని పనులను నిలిపివేసి కాంట్రాక్టర్ల డిపాజిట్లను తిరిగి చెల్లించాలని పలుమార్లు ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు.

పెండింగ్ బిల్లులను ఎటువంటి సిఫార్సులు, ప్రభావాలు లేదా వివక్ష లేకుండా సీనియారిటీ ప్రాతిపదికన చెల్లించాలని డిమాండ్ చేశారు. "ముందుగా వచ్చిన బిల్లుకు ముందుగా చెల్లింపు" అనే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిలో కాంట్రాక్టర్లు కీలక భాగస్వాములని, ప్రభుత్వం పెండింగ్ బిల్లులను పారదర్శకంగా విడుదల చేసి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించే "చలో హైదరాబాద్" మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టర్లు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# "నయా హిట్లర్ పాలనకు ప్రజలే ముగింపు పలుకుతారు"

- రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విరుచుకుపాటు
- రైతులను లాఠీలతో, ప్రజలను పన్నులతో కొడుతున్న ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 7 ప్రజా జ్యోతి;

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

"బీఆర్ఎస్ హయాంలో ఎరువుల కొరతే లేదు"

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతి మండలంలో గోదాములు నిర్మించి ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవడంతో రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని, కొన్ని చోట్ల లాఠీచార్జీలను కూడా ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"45 రోజులైనా ధాన్యం కొనడం లేదు"

రైతులు పండించిన వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో 45 రోజులుగా ధాన్యం పేరుకుపోయినా స్పందన లేదని, గన్నీ సంచులు లేక రైతులే సొంతంగా బస్తాలు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

"రైతు గౌరవం.. భూమి విలువ రెండూ తగ్గాయి"

కేసీఆర్ పాలనలో రైతుకు గౌరవం పెరగడంతో పాటు భూముల విలువలు కూడా పెరిగాయని, కాంగ్రెస్ పాలనలో రైతు గౌరవంతో పాటు భూముల విలువ కూడా పడిపోయిందని ఆరోపించారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

"హైడ్రా పేరుతో పేదల ఇళ్లపై కూల్చివేతల కత్తి"

హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని హరీష్ రావు విమర్శించారు. తానే హిట్లర్‌ను ఇష్టపడతానని, హిట్లర్‌ను చూసే హైడ్రా తీసుకొచ్చానని చెప్పుకోవడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు.

"ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు"

ఒకవైపు హామీలను అమలు చేయకుండా, మరోవైపు రిజిస్ట్రేషన్ ఫీజులు, వాహన పన్నులు, మద్యం ధరలు, ఆర్టీఏ ఛార్జీలు పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపారని



ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తిరిగి గెలవలేరని అన్నారు.

భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు

ఈ సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిరుమల్ల రాకేష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈద శంకర్ రెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, రఘువీర్ సింగ్, గంట రాములు యాదవ్, మమతా రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, కటారి రేవతిరావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరం

### బాల కార్మికులు కనిపిస్తే 1098కు సమాచారం ఇవ్వండి

కరీంనగర్ బ్యూరో,జూన్ 7( ప్రజాజ్యోతి )

బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల కార్మికులు




కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ పట్టణంలోని ఓ చికెన్ సెంటర్‌లో బాల కార్మికుడు పనిచేస్తున్నాడనే సమాచారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఉచిత సేవకు అందింది. ఈ విషయాన్ని చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సృజన్ రెడ్డి సహకారంతో డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, పోలీసు ప్రత్యేక బృందం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంబంధిత దుకాణాన్ని తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా యజమానికి బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమని అవగాహన కల్పించి కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలుడిని వెంటనే పాఠశాలలో చేర్పించి విద్యాభ్యాసం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో బాల కార్మికులను నియమించవద్దని హెచ్చరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మికులు, బాలలపై వేధింపులు లేదా బాలల సంక్షేమానికి సంబంధించిన ఏ సమస్య కనిపించినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# పీఎంజె దోపిడీ కేసులో పోలీసుల దూకుడు

కస్టడీ విచారణలో కీలక ఆధారాలు

దోపిడీకి వాడిన పిస్టల్స్,సెల్ ఫోన్ రికవరీ

బీహార్‌లో ఎ-10 కీలక నిందితుడు అరెస్ట్

కరీంనగర్ క్రైం, జూన్ 07, ప్రజాజ్యోతి:

కరీంనగర్‌లోని పీఎంజె జువెలరీ షాప్ దారిదోపిడీ కేసు దర్యాప్తులో పోలీసులు మరో కీలక పురోగతి సాధించారు.ఈ కేసులో ప్రధాన నిందితులైన ముగ్గురిని నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీలో విచారించగా,నేరానికి ఉపయోగించిన రెండు పిస్టల్స్‌తో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు పరారీలో ఉన్న కీలక నిందితుడు A-10ను బీహార్ రాష్ట్రంలో అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదివారం వివరాలు వెల్లడించారు.న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎ-1 సుబోధ్ సింగ్,ఎ-2 రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్,ఎ-3 రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్‌లను జూన్ 3 నుంచి జూన్ 7 వరకు పోలీస్ కస్టడీలోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు.విచారణ సందర్భంగా నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు వెలిచాల బైపాస్ రోడ్ సమీపంలోని చెట్ల పొదల్లో దాచిన రెండు పిస్టల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అలాగే నిందితులు పరారైన మార్గంపై దర్యాప్తు చేపట్టగా,మద్దునూరు గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతం సమీపంలో నేరానికి సంబంధించిన ఒక వివో మొబైల్ ఫోన్‌ను గుర్తించి పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.అయితే దొంగిలించిన బంగారం,వజ్రాల ఆభరణాల ఆచూకీ విషయంలో నిందితులు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని పోలీసులు తెలిపారు. ఆభరణాలను ఎక్కడ దాచారు,ఎవరికి విక్రయించారు,డబ్బు లావాదేవీలు ఎలా జరిగాయనే అంశాలపై నిందితులు పరస్పర విరుద్ధమైన వాంగ్మూలాలు ఇస్తూ దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు నిందితులను మరోసారి పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానంలో ప్రత్యేక రిక్విజిషన్ దాఖలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.ఇదిలా ఉండగా,కేసులో పరారీలో ఉన్న కీలక నిందితుడు ఎ-10 అమర్‌సింగ్ అలియాస్ పహిల్వాన్ అలియాస్ అమరేంద్ర కుమార్ సింగ్‌ను జూన్ 4న బీహార్ రాష్ట్రంలోని సలింపూర్ ప్రాంతంలో ప్రత్యేక పోలీస్ బృందం అరెస్ట్ చేసింది. స్థానిక న్యాయస్థానం నుంచి ట్రాన్సిట్ వారెంట్ పొందిన అనంతరం అతడిని కరీంనగర్‌కు తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.కేసులో మిగిలిన పరారీ నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీస్ కమిషనర్ తెలిపారు.




## పోతూర్ లో పోచమ్మ బోనాలు

ఇల్లంతాకుంట జూన్ 7(ప్రజజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోతూర్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు మహిళలు అమ్మవారికి నైవేద్యం హారతి సమర్పించి ఒడిబియ్యం పోసి మొకులు చలించు కొన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు బొంపల్లి రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మందాటి లక్ష్మారెడ్డి కోశాధికారి చెరుకు మల్లారెడ్డి కార్యదర్శులు వడియాల శ్రీనివాస్ రెడ్డి దోర్నాల గంగారెడ్డి రోడ్ల వీరారెడ్డి మరియు రెడ్డి సంఘం పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

### పల్లిమక్త లో ప్లాస్టిక్ రహిత లక్ష్యంగా ముందడుగు..
### దుకాణాలపై కార్యదర్శి, పాలకవర్గం నోటీసుల జారీ..

కోనరావుపేట, జూన్.7(ప్రజాజ్యోతి)

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, ప్రభుత్వం చేపట్టిన ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయడంలో కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ పంచాయతీ ముందడుగు వేస్తుంది గ్రామంలోని కిరాణా



దుకాణాలు, వ్యాపార సంస్థలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఇందులో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్,ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత,పాల్గొని వ్యాపారులకు అవగాహన కల్పించారు.

ఏకపక్షంగా ప్లాస్టిక్ కవర్లు, నాణ్యత లేని ప్లాస్టిక్ సంచులను వాడటం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, వాటిని వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగులు వాడాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్, మొకనపెల్లి బాలరాజు, జాగిరి ఆనందం, జిన్నా సమత, జాగిరి లక్మి, పాల్గొన్నారు.

## చేక్కపల్లి గ్రామంలోఉచిత వైద్య శిబిరం

వేములవాడ,జూన్,7:ప్రజాజ్యోతి

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోవేములవాడ డాక్టర్ సింధు సింధు పిల్లల హాస్పి టల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరంనిర్వహించడంజరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్. సింధు ఎం డి పీడియాట్రిక్ నీలోఫర్ పా ల్గొని సుమారు 100 మంది చిన్న పిల్లలనుపరీక్షలునిర్వహించి వారి కి ఉచితంగామందులు ఇచ్చారు



మానసిక శరీరక ఎదుగుదల పి ల్లల వ్యాక్సినేషన్ సీజనల్ వ్యా ధుల పట్ల అవగాహన కల్పించా రు

కార్యక్రమాన్ని చెక్కపల్లి స ర్పంచ్ అడ్డిక లక్ష్మీ శ్రీనివాస రెడ్డి ఉప స ర్పంచ్ కాదాసు అనిల్ ప్రారం భించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ సింధు ఎండీ పీడియాట్రిక్ చెక్కపల్లి గ్రా మంలో పిల్లలకు ఉచిత వైద్య సే వలుమందులుఅందించినందుకు ప్రత్యేకమైన అభినందనలు కృత జ్ఞతలుతెలియజేశారు

ఈ కార్యక్రమంలో గ్రామవార్డు స భ్యులు గ్రామ పెద్దలు. కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షు లు సోయినేని కరుణాకర్ హాస్పి టల్ నిర్వాహకులు పత్తిపాక శ్రీని వాస్,మల్యాల.పరశురాములు ఆముదాల కిషన్. పార్వతి,అరు ణ్ దుస కృష్ణ. గ్రామ ప్రజలు యు వకులు పాల్గొన్నారు

# నిరంతరం విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం




**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవీ విద్యుత్ ట్రాన్సఫార్మర్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రతీ పల్లెలో విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రభుత్వం అధనంగా / ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్యుత్ మరియు అంతరాయం లేకుండా అందించేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అనేక మంది పేదలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. గత పాలకుల వలన చీకట్లో బ్రతుకులు వెళ్లదీశారని పేర్కొన్నారు. ఆర్థిక భారమైనప్పటికీ ఉచిత విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం సంకల్పంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు బొల్లగాని వెంకటరామారావు, గుగులోత్ వెంకటి, ఠాగూర్సింగ్, గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య, రామయ్య, జ్యోతిబస్సు, వల్లాల కృష్ణ, కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, రవి, హోనుమా, కాకామాను మల్లిఖార్జునావు, మూడు రమేష్, సత్యనారాయణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు

● అర్హత కలిగిన ప్రతీ ఓటరు జాబితాలో ఉండాల్సిందే



**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమ అమలు లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం బీఎల్వో లకు సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రాజేశ్వరపురం లోని సర్ కార్యక్రమం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. బీఎల్వో లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి సేకరించాలని సూచించారు. వలసలు, మరణించిన, డబుల్ ఓటర్ల తొలిగింపు కోసమే తప్పా...అర్హులను తొలిగించేందుకు ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతీ ఓటరు పేరు జాబితాలో ఉ ంటుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డు గుర్తింపు కు మాత్రమే పరిగణించాలని, పుట్టిన తేది నిర్ధారణ కు ఇతర పత్రాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందడి..!




**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం బోనాల సందడి నెలకొంది. మండలం లోని ఆచార్లగూడెం లో గంగమ్మ తల్లి దైవం కు బోనాల పండగ ను నిర్వహించారు. గ్రామం లో మహిళలు బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. దేవాలయం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆటా, పాటలతో సందండి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు లిక్కి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. మండలం లోని రాయగూడెం లో బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వేణు, సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయతాంబులాల వేడుకకు హాజరైన ఖమ్మం జిల్లా
# కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు



**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండల కేంద్రంలోని కొరట్లగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగుల్ పాషా ఉ హుస్సేన్ బి గార్ల దంపతుల కుమార్తె నిశ్చయతాంబులాల వేడుకకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చులకూర నాగరాజు హాజరై హసీనా ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు,షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా ,గడిపల్లి నవీన్ , షేక్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన, అభిషేకం



**భద్రాచలం టౌన్ , జూన్ 7, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం సందర్భంగా రామయ్యకు ఆర్జిత సేవలో భాగంగా మూలవరులకు ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన సేవ నిర్వహించారు. ఈ సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అలాగే స్వామి వారిని చత్తీస్గఢ్ రాష్ట్ర ఆయిల్ సీడ్ చైర్మన్ జితేంద్ర కుమార్ సాహూ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ఖమ్మంలో ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్
# వ్యవస్థాపకులు డాక్టర్ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

● జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ జర్నలిస్టు ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ నాయకుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తొలి రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య 61వ జన్మదిన వేడుక స్థానిక ఖమ్మం నగరంలో గల అన్నం ఫౌండేషన్ అనాధ శరణాలయంలో కేక్ కట్ కటింగ్ జరిగింది. అనంతరం,పండ్లు పంచుతూ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది అనంతరం శ్రీ కుసుమా రియల్ ఎస్టేట్ గార్డెన్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి



సోమయ్య పేరు మీద శివుడికి ఇష్టమైన కదంబ చెట్టును నాటడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, సోమయ్య ప్రస్థానం ఉమ్మడి నల్గొండ జిల్లా గా ఉన్నప్పుడు మొదలై ఇప్పుడు ప్రస్తుతం సూర్యాపేట జిల్లా గా మార్పు చెందింది. ఆనాడు నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట కు చెందిన, సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సోమయ్య, హైదరాబాద్లో పీ.జీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి,జర్నలిజాన్ని సామాజిక సేవా సాధనంగా మల్చుకున్నారు.

**ఉద్యమ ప్రస్థానం**

2008లో 1300 మంది సభ్యులతో కూడిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీని స్థాపించారు. 2009లో హైదరాబాద్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

**సంస్థల నిర్మాణం**

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పాత్రికేయులను ఏకం చేస్తూ 2010లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ను, ఆ తర్వాత 2014 జూన్ 12న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ను స్థాపించి 33 జిల్లాలకు విస్తరించారు.

**ముఖ్య పోరాటాలు:**-జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, బీమా,పింఛన్లు, పాత్రికేయ స్వేచ్ఛ,రక్షణ కోసం మూడు దశాబ్దాలుగా నిరంతర



పోరాటాలు సాగించారు.

**అందుకున్న ప్రతిష్ఠాత్మక పురస్కారాలు:**


గౌరవ డాక్టరేట్ (2020) గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ జర్నలిజం' పట్టా

**రాష్ట్రస్థాయి అవార్డులు:** పాత్రికేయ శిరోమణి పురస్కారం' (2019)పాత్రికేయ సేవా రత్న పురస్కారం,నల్లగొండ జిల్లాలో ఉగాది శ్రేష్ఠ పాత్రికేయ పురస్కారం (2026)'**జాతీయ పురస్కారం:** సామాజిక బాధ్యత గల జర్నలిజానికి గాను జాతీయ స్థాయి 'స్పైస్ అవార్డు 60 ఏళ్ల జీవన ప్రస్థానాన్ని, 30 ఏళ్ల ఉద్యమ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని 61వ వసంతంలోకి అడుగుపెడుతున్న మామిడి సోమయ్యకు ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ ( హెచ్-2843), అధ్యక్షులు నానబాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్,కోశాధికారి వేములకొండ రమేష్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ ,మామిడాల కిరణ్,టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్



అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్,టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మొగలి నాగేశ్వరరావు,పులిపాటి పాపారావు, ఫెడరేషన్ సభ్యులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

- పది పరీక్షలు రాసిన విద్యార్థులు వేటలో కార్పొరేట్ కళాశాలలు!
- అప్పుడే మొదలైన ఇంటర్ అడ్మిషన్లు!
- విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం!
- రంగంలోకి లెక్చరర్లు, పిఆర్వోలు
- పాఠశాలల నిర్వాహకులకు తాయిలాలిచ్చి డేటా సేకరణ..?




# కార్పొ"రేట్" వల!

**ఇల్లందు, జూన్ 7 ( ప్రజా జ్యోతి)** ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందించేందుకు తపన పడుతుంటారు. ఎంత కష్టమైనా, ఖర్చయినా నాణ్యమైన విద్యను అందించాలని కోరుకుంటారు. దీంతో వారి ఆరాటాన్ని కార్పొరేట్ కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. మా కళాశాలలలో చేర్పిస్తే మీ పిల్లల ఇలా... అలా... అవుతారని మభ్యపెడుతున్నారు. ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే ఇంత శాతం ఫీజు తగ్గుతుందని ప్యాకేజీల పేరిట కోర్సుకో రేటు కడుతూ ఇంటివద్దనే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. విద్యార్థులకు ఇష్టమైన కోర్సు కాకుండా వారు చె ప్పిన కోర్సులోనే జాయిన్ చేసి వారి భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే లెక్చరర్లు, పిఆర్వో లు ఊర్లలో వాలిపోతున్నారు.

**డబ్బులిచ్చి డేటా సేకరణ**

కార్పొరేట్ కళాశాలలు ఏజెంట్లకు కమిషన్లు, వేతనాలు చెల్లిస్తుండడంతో వారు విద్యార్థులను చేర్పించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. ఎవరైనా తల్లిదండ్రులు ఫలితాలు రాకముందే ఎలా చేర్పించాలంటూ ప్రశ్నిస్తే మీ పిల్లలు బాగానే చదువుతారని మాకు సమాచారం ఉ ందని తప్పకుండా పాస్ అవుతారని చెప్పడం విశేషం. అవసరమైతే పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయుల నుండి తల్లిదండ్రులతో మాట్లాడించడం జరు గుతుంది. ఒకవేళ పాస్ కాకపోతే చె ల్లించిన డబ్బులు తిరిగి ఇస్తామంటూ హామీలిస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఆయా కళాశాలల్లో చేర్పిస్తే ఫీజులో నుంచి 10 నుండి 15 శాతం వరకు కమిషన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. పాఠశాలలలో విద్యనభ్యసించిన పది పరీక్షలు రాసిన విద్యార్థులకు సంబంధించిన డేటాను సైతం డబ్బులిచ్చి తీసుకోవడం జరుగుతుందని తెలుస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు పిఆర్వో, లెక్చరర్లు, కార్పొరేట్ కళాశాలల కార్యాలయం నుంచి ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.

**అప్రమత్తతే ముఖ్యం**

తల్లిదండ్రులు తొందరపడి కార్పొరేట్ కళాశాలల మాయమాటలు నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి కళాశాలలో చేరితే తరువాత ఎవరు పట్టించుకోరని పేర్కొంటున్నారు. ముందుగా విద్యార్థులు అభిప్రాయం, సదరు కళాశాలలో విద్య నాణ్యత, బోధన చేస్తున్న వారి అనుభవం అంశాలను కళాశాలలకు చెందిన సీనియర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్న తర్వాత ఆలోచించి అడ్మిషన్ కు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.కార్పొరేట్ కళాశాలల ఆగాడాలను కట్టడి చేయాలి: చాందావత్ రమేష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల అసత్య ప్రచారం, ఆగడాలను కట్టడి చేయాల్సిన బాధ్యత జిల్లా ఇంటర్ బోర్డు అధికారులదే. అక్రమ అడ్మిషన్ల దందాపై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించి పోరాటం చేస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులను అడ్మిషన్ల కోసం ఇబ్బందులకు గురి చేయవద్దు. అలా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**కార్పొరేట్ వలలో విద్యార్థుల భవిష్యత్తు?**

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల వేటలో కార్పొరేట్ కళాశాలలు

ఇంటర్ అడ్మిషన్ల పేరిట తల్లిదండ్రులకు గాలం

రంగంలోకి లెక్చరర్లు, పీఆర్వోలు

పాఠశాలల నుంచి విద్యార్థుల డేటా సేకరణపై అనుమానాలు

పదో తరగతి పరీక్షలు ముగియగానే ఇంటర్ అడ్మిషన్ల కోసం కార్పొరేట్ కళాశాలలు పోటీపడుతున్నాయి. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుపై తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకుని ఆకర్షణీయ ప్రకటనలు, భారీ రాయితీలు, ప్రత్యేక ప్యాకేజీల పేరుతో అడ్మిషన్లు చేపడుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల ఆసక్తులు, అభిరుచులను పక్కనబెట్టి కళాశాలలు సూచించిన కోర్సుల్లోనే చేర్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**డబ్బులిచ్చి డేటా సేకరణ..?**

అడ్మిషన్ల కోసం కార్పొరేట్ కళాశాలలు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు సమాచారం. పీఆర్వోలు, లెక్చరర్లు గ్రామాల వారీగా తిరుగుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సంప్రదిస్తున్నారని తెలుస్తోంది. కొందరు ఏజెంట్లకు కమిషన్లు, ప్రోత్సాహకాలు అందిస్తూ విద్యార్థులను చేర్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఫలితాలు వెలువడకముందే విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తారని చెప్పి అడ్మిషన్లు తీసుకోవడం, అవసరమైతే పాఠశాల యాజమాన్యాలు లేదా ఉ పాధ్యాయుల ద్వారా తల్లిదండ్రులతో మాట్లాడించడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉ న్నాయి. విద్యార్థుల వివరాలను పాఠశాలల నుంచి డబ్బులిచ్చి సేకరిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**ఫోన్ కాల్స్‌తో ఇబ్బందులు**

విద్యార్థుల తల్లిదండ్రులకు పీఆర్వోలు, లెక్చరర్లు, కళాశాల కార్యాలయాల నుంచి వరుస ఫోన్ కాల్స్ వస్తున్నాయని సమాచారం. అడ్మిషన్ల కోసం ఒత్తిడి తీసుకువస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.

**అప్రమత్తతే రక్షణ**

కార్పొరేట్ కళాశాలల ప్రచారాన్ని చూసి తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. కళాశాల ఎంపికలో విద్యార్థి ఆసక్తి, బోధనా ప్రమాణాలు, అధ్యాపకుల అనుభవం, గత ఫలితాలు వంటి అంశాలను పరిశీలించాలని సూచిస్తున్నారు. అలాగే ఆ కళాశాలలో చదువుతున్న లేదా చదివిన సీనియర్ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే అడ్మిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటున్నారు.

**కార్పొరేట్ కళాశాలల ఆగడాలను అరికట్టాలి: చాందావత్ రమేష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు**

కార్పొరేట్ కళాశాలల అసత్య ప్రచారం, అక్రమ అడ్మిషన్ విధానాలను జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు కట్టడి చేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు డిమాండ్ చేశారు. అడ్మిషన్ల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ అడ్మిషన్ దందాపై భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# చాప కింద నీరులా బీపీ, షుగర్ వ్యాధులు



- ప్రతి నలుగురిలో ఒకరి బీపీ, ఐదుగురిలో ఒకరికి షుగర్
- ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్యులు టి పవన్ కుమార్
- బత్తినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య క్యాంపులు
- 69వ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతం

**బోనకల్, జూన్ 7 (ప్రజా జ్యోతి):** బిపి , షుగర్ వ్యాధులు చాప కింద నీరులా వ్యాపిస్తున్నాయని, ప్రతి నలుగురిలో ఒకరికి బీపీ, 30 ఏళ్లు నిండిన ప్రతి ఐదుగురిలో ఒకరికి షుగర్ వ్యాప్తిస్తుందని ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్యులు టి పవన్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్లో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి అదివారం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక 69వ క్యాంపు అదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం అనారోగ్యం బారిన పడే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోందని, తినే ఆహారం, మానసిక ఒత్తిళు ,, ఆర్థిక ఇబ్బందులు, నిద్రలేమి, సరైన వ్యాయామం లేకపోవడం తదితర కారణాల వల్ల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు. ఇక ఎక్కువగా బిపీ, షుగర్లు చాపకింద నీరులా వ్యాప్తిస్తున్నాయని, గతంలో పట్టణాల్లో ఎక్కువగా కనిపించే ఈ జబ్బులు ఇప్పుడు పల్లెలోనూ వ్యాపిస్తున్నాయ అన్నారు. గ్రామాల్లో 26 శాతం మంది, పట్టణాల్లో 30 శాతం మంది బిపి బాధితులు, పల్లెలో 19 శాతం మంది, పట్టణాల్లో 24 శాతం షుగర్ బాధితులున్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. బారీ స్థాయిలో బీపీ, షుగర్ బాధితులుండటం అత్యంత ఆందోళన కలిగించే అంశమని ఆందోళన వ్యక్తం చేశారు. అవగాహన లేక కొందరు, నిర్లక్ష్యంతో మరికొందరు ఈ రెండు ప్రమాదకర జబ్బులను నియంత్రణలో ఉంచుకోలేక గుండె జబ్బుల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, గొల్లపల్లి కృష్ణారావు, క్యాంపు సహాయకులు యంగల గిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అర్షా స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో "రన్ ఫర్ పీస్" విజయవంతం

## శాంతి సందేశం తో ఆకట్టుకున్న ఐదు కిలో మీటర్ల శాంతి పరుగు

కాప్రా, జూన్ 07 :
ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధాలు, హింసాత్మక సంఘటనలు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి, ఐక్యత, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అర్షా స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ఆధ్వర్యంలో





ఆదివారం పెద్ద ఎత్తున "రన్ ఫర్ పీస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సైనిక్‌పురి పరిసర ప్రాంతాల కాలనీల నివాసితులు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 'యుద్ధం వద్దు– ద్వేషం వద్దు– ఉగ్రవాదం వద్దు' అనే ప్రధాన నినాదంతో సాగింది. ఈ శాంతి పరుగు కార్యక్రమాన్ని జవహర్‌నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ఎస్. చక్రపాణి, హైకోర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త నరేష్ సుంకర, అర్షా స్కూల్ డైరెక్టర్ సాయి ఫణేంద్ర, ప్రిన్సిపల్ శ్రీమతి చిత్రా ఎం. భట్ జెండా ఊపి ప్రారంభించారు. అర్షా స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ ఐదు కిలో మీటర్ల శాంతి పరుగు, పరిసర కాలనీల గుండా సాగి తిరిగి పాఠశాల ప్రాంగణంలో ముగిసింది. పాల్గొన్న వారంతా ఉత్సాహంగా పరిగెత్తుతూ 'భవిష్యత్తు సైరన్లతో కాదు... పిల్లల నవ్వులతో మార్మోగాలి' అనే సందేశాన్ని సమాజానికి చాటి చెప్పింది. పాఠశాల చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు అభినందించారు. యువతలో శాంతి భావన, క్రమశిక్షణ, బాధ్యతాయుత

# నేటి నుంచి చేప ప్రసాదం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

సుమారు 1.4 లక్షల చేప పిల్లలను సిద్ధంగా ఉంచినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చిన్నపిల్లలకు ఇచ్చే చిన్న చేపను రూ. 40 చొప్పున, పెద్ద చేపలను రూ. 50 చొప్పున విక్రయించనున్నారు. మొత్తం 1.5 లక్షల మంది భక్తులకు సరిపోయేలా దాదాపు 5 క్వింటాళ్ల ప్రసాదాన్ని తయారు చేసినట్లు బత్తిని కుటుంబసభ్యులు తెలిపారు. దాదాపు 180 ఏళ్ల నుంచి బత్తిని కుటుంబం ఉబ్బసం సమస్య ఉన్న వారి కోసం చేప మందు పంపిణీ చేస్తోంది. కొన్నాళ్లకు ఇది చేప ప్రసాదంగా మారింది. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం నాంపల్లి గాంధీభవన్ వెనుక ఉన్న వేర్ హౌసింగ్ గోదాముల గేటు వద్ద 1 నుండి 6వ నంబరు వరకు ప్రత్యేక కౌంటర్లను కేటాయించారు. భక్తుల రవాణా సౌకర్యం కోసం జేబీఎస్, ఎంజీబీఎస్, కాచిగూడ తదితర ప్రాంతాల నుంచి ఆర్టీసీ ఉచిత బస్సులను నడుపుతోంది. జీహెచ్‌ఎంసీ, జలమండలి, పోలీస్, ట్రాఫిక్ సహా మొత్తం 14 ప్రభుత్వ శాఖలు ఈ చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లలో భాగస్వాములు అయ్యాయి. చేప ప్రసాదం పంపిణీపై బత్తిని అనిరుధ్‌గౌడ్ మాట్లాడుతూ.. సోమవారం రాత్రి మొదలయ్యే చేప ప్రసాదం పంణిణీ ఈ నెల 9వ తేదీ రాత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆ తర్వాత దూద్‌బౌలిలోని తమ నివాసంలో మరో 3 రోజుల పాటు ప్రసాదాన్ని అందజేస్తామని తెలిపారు. ప్రసాదం కోసం వచ్చే చివరి వ్యక్తి వరకు పంపిణీ జరిగేలా బత్తిని సోదరులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ వివరించారు. ప్రతి ఏడాది తరహాలో ఈసారి సైతం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం రాత్రి 8 గంటల వరకు ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని తెలిపారు. బత్తిని కుటుంబం ఇచ్చే చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి బస్సులు, కార్లలో వచ్చే వారు గాంధీభవన్ లేదా గృహకల్ప బస్టాప్‌ల వైపు నుంచి రావాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే ఆటోల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం షెజాన్ హోటల్ వద్ద ప్రత్యేకంగా ఆటోలు ఆగే స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాంపల్లి పరిసర రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, సాధారణ ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జూన్ 15న స్కూల్స్ రీఓపెనింగ్

మొదటిపేజీ తరువాయి..

నవీన్ నికోలస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి వేసవి సెలవుల తర్వాత జూన్ 12న పాఠశాలలను తిరిగి తెరవాలని విద్యాశాఖ భావించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అంటే జూన్ 13న రెండో శనివారం, జూన్ 14న ఆదివారం వచ్చాయి. కేవలం ఒక్క రోజు అంటే జూన్ 12న స్కూళ్లు తెరిచి, ఆ వెంటనే వరుసగా రెండు రోజులు సెలవులు రావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నుండి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు అందాయి. ఈ విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం, విద్యార్థుల సౌకర్యార్థం రీఓపెనింగ్ తేదీని జూన్ 15 సోమవారంకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.పాఠశాలల పునఃప్రారంభం ఆలస్యం కావడం వల్ల విద్యార్థులు కోల్పోయే విద్యా సమయాన్ని, నిర్దేశిత పనిదినాలను భర్తీ చేసేందుకు విద్యాశాఖ ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్ 2026–27 ప్రకారం పనిదినాల నియమాలను పాటించేందుకు గాను.. వచ్చే నెల జూలై 11 వచ్చే రెండో శనివారాన్ని సాధారణ పనిదినగా మార్చారు. ఆ రోజున రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు యథావిధిగా నడుస్తాయని స్పష్టం చేశారు. ఈ నూతన ఆదేశాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతీయ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు, అలాగే అన్ని జిల్లాల డీఈవోలు తమ పరిధిలోని పాఠశాలలకు చేరవేసి, తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు.

# నాగోల్ నూతన ఆర్టీవో గా సి.హెచ్ కొండయ్య బాధ్యతల స్వీకరణ

రంగారెడ్డి జూన్ 07(ప్రజాజ్యోతి)
రవాణా శాఖ సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు సులభంగా అందించడమే తమ లక్ష్యం అని, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ అర్హులైన అభ్యర్థులకు వేగవంతమైన సేవలను అందిస్తామని నాగోల్ ప్రాంతీయ రవాణా అధికారి(ఆర్టీవో) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కొండయ్య అన్నారు. ఆయనతో పాటుగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు(ఎంవిఐలు)గా టి.వెంకటేశ్వర రావు, నేహా రాజశేఖర్, లావణ్యలు కూడా బాధ్యతలను చేపట్టారు.ఇంతకు ముందు నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ఇన్చార్జి ఆర్టీవో గా విధులు నిర్వర్తించిన టి. అమర్ నాథ్ ఇబ్రహీంపట్నం మన్నెగూడ ఆర్టీవో



కార్యాలయానికి బదిలీ కాగా, నల్లగొండలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్ కొండయ్య పదోన్నతి పై నాగోల్ కు బదిలీ అయ్యి బాధ్యతలు స్వీకరించారు. గద్వాలలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వర్తించిన టి. వెంకటేశ్వర రావు, సికింద్రాబాద్ నుండి నేహా రాజశేఖర్, నల్లగొండ నుండి లావణ్యలు బదిలీపై వచ్చి నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ కార్యాలయంలో వారు తమ విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా నాగోల్ ఆర్టీవో సిహెచ్ కొండయ్య మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని,రోడ్డు



భద్రతపై ప్రజలకు మరింత అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల సహకారంతో నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ను ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు,శాఖ సిబ్బందిని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ,వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు జాప్యం లేకుండా వారి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజల మన్ననలు అందుకోవాలని సూచించారు.

# శ్రీశ్రీశ్రీ వీరన్నగుట్ట భద్రకాళి రామలింగేశ్వరస్వామి క్షేత్రం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

రంగారెడ్డి జూన్07 (ప్రజా జ్యోతి)
లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ వీరన్న గుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి క్షేత్రం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని భరాస యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా



విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లోని దాదాపు పది నుండి పన్నెండు కాలనీల ప్రతినిధులు,కాలనీవాసులు పాల్గొని క్షేత్ర అభివృద్ధి,కాలనీ సమస్యలపై సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలు సూచనలు తెలియజేశారు.కాలనీ నందు పలు సమస్యలు నెలకొని ఉన్నాయని, ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం,రహదారులుపార్కింగ్,తాగునీరు, విద్యుత్ దీపాలు, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు.అలాగే కొన్ని కాలనీల నందు రోడ్లు, డ్రైన్స్,మంచినీటి వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. అనంతరం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలని అభివృద్ధిలో భాగంగా కాలనీ అసోసియేషన్ పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.మొదటగా భూగర్భ వ్యవస్థ పూర్తి అయ్యాక మిగిలిన అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.దానిలో భాగంగా ముందుగా ట్రంక్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుతం కొన్ని కాలనీల నందు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులకు మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు.అతి త్వరలోనే అన్ని కాలనీవాసులకు డ్రైన్స్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశాక రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే వీరన్నగుట్ట క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రమని, భక్తులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఇట్టి దేవాలయం నందు గతంలో అప్పటి దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ని పిలిపించి దేవాలయ అభివృద్ధికి దాదాపు 18 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.దానిలో భాగంగా మొదటి విడతగా అయిదు కోట్ల రూపాయలతో దేవాలయం చుట్టుముట్టు కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం దేవాలయ అభివృద్ధి మందకోడిగా సాగుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో ఇట్టి దేవాలయం అభివృద్ధి విషయంలో ఎలాంటి వెనకడుగు వేసేది లేదని తెలిపారు.ఆరు నూరైనా దేవాలయం అభివృద్ధి విషయంలో ఇట్టి వీరన్నగుట్టను అద్భుతమైన దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో క్షేత్ర అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,చెన్నగోని శ్రీధర్ గౌడ్,నక్కరవీందర్ గౌడ్, సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి,ధనలక్ష్మి,కళ్లెం రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షణ, భద్రత, వాణిజ్యంపై విస్తృత చర్చలు

మొదటిపేజీ తరువాయి..

చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. ఈ చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి మంచి ఊపునిచ్చాయని పేర్కొన్నారు. ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం దిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఇండోనేసియా విదేశాంగ మంత్రి మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, సుగియోనోలు కీలక అంశాలపై చర్చించారు.ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం పర్యటనకు వచ్చానని, మళ్లీ రావడానికి ఏదో ఒక కారణాన్ని వెతుకుతూనే ఉన్నానని చెప్పారు. ఈ పర్యటన మన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని తాను భావిస్తున్నానని వెల్లడించారు. త్వరలో భారత ప్రధాని ఇండోనేసియా పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో భారత్, ఇండోనేసియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మేము ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నామో ఈ సమావేశం తెలియజేస్తుంది. ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, అనేక ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా. అలాగే జకార్తాలో



కోసం మీకు (సుగియోనో), మీ ప్రతినిధి బృందానికి దిల్లీలో స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉంది. గత నెలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా మనం కలుసుకునే అవకాశం లభించింది. మీరు మళ్లీ భారతదేశాన్ని సందర్శించడానికి సమయం కేటాయించినందుకు అభినందనలు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత్–ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశం జరుగుతోంది. ఈ నాలుగేళ్ల కాలంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మంచి పురోగతిని సాధించాయి. 2025నాటికి భారత్, ఇండోనేసియా దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. అలాగే గతేడాది దేశ 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే గౌరవం మాకు దక్కిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జకార్తా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, మంచి ఫలితాలను ఇస్తుందని తాను ఆశిస్తున్నానని ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో వ్యాఖ్యానించారు. తనకు, తన ప్రతినిధి బృందానికి అందించిన ఆప్యాయమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. వాస్తవానికి కొన్ని వారాల క్రితమే తాను దిల్లీ ప్రధాని మోదీకి స్వాగతం పలికే ఏర్పాట్లకు దోహదపడుతుందని భావిస్తున్నాం. 2022లో జరిగిన గత జాయింట్ కమిషన్ సమావేశం నుంచి ఇరు దేశాలు పరస్పర సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించడానికి, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించడానికి, అలాగే ప్రభోవో సుబియాంటో భారత పర్యటన సందర్భంగా నాయకుల మధ్య జరిగిన సమావేశ ఫలితాలపై తదుపరి చర్యలు తీసుకోవడానికి ఇదొక ముఖ్యమైన సమావేశం" అని సుగియోనో తెలిపారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో కలిసి 8వ భారత్–ఇండోనేసియా సంయుక్త కమిషన్ సమావేశానికి సహ–అధ్యక్షత వహించేందుకు ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో దేశ రాజధాని దిల్లీకి వచ్చారు. భారత్, ఇండోనేసియాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే కీలక చర్యల్లో భాగంగా పలు వ్యూహాత్మక రంగాలలో సహకార పరిధిని విస్తరించే లక్ష్యంతో ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో కీలక ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని ఒక అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత..

మొదటిపేజీ తరువాయి..

కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (×=+జ) తెలిపింది. వారి 4 ట్యాంకర్లపై కూడా కాల్పులు జరిగాయి. అనుమతి లేకుండా హర్మూజ్ నుంచి వెళ్లడానికి ప్రయత్నించిన ఓడలు, ట్యాంకర్లపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. కువైట్ సైన్యం తెలిపిన ప్రకారం, ఉదయం దేశ వైమానిక సరిహద్దుల్లోకి ప్రవేశించిన 7 బాలిస్టిక్ క్షిపణులను అది అడ్డుకుంది. అంతేకాకుండా, మిస్సైల్స్ అనేక నివాస ప్రాంతాల మీదుగా వెళ్ళాయి. దీని వల్ల కొంత శిథిలాలు అక్కడ పడ్డాయి. ఇరాన్ దాడి వల్ల ఆస్తికి చాలా నష్టం జరిగిందని కువైట్ సైన్యం తెలిపింది. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. మరోవైపు బహ్రెయిన్‌లో సైరన్‌లు మోగాయి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రభుత్వం కోరింది.



# కొండాపూర్ లో అనుమతుల పేరుతో అక్రమ నల్లమట్టి రవాణా..

**అనుమతులు లేకుండా రాత్రి వేళలో మట్టి రవాణా.**

**కొండాపూర్ పెద్ద చెరువులో అక్రమాలు.**

**నిరంతరం లారీలు, ట్రిప్పర్ల ప్రయాణం తో రహదారులకు దెబ్బ.**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్
కొండాపూర్ పెద్ద చెరువు సర్వే నెం. 536 భూమి నుండి అనుమతుల పేరుతో జరుగుతున్న అక్రమ నల్లమట్టి తరలింపును నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు సర్వే నంబర్ 536 శిఖం భూమిలో నుంచి నల్లమట్టిని కొందరు ప్రైవేట్ వ్యాపారస్తులు అనుమతుల పేరుతో భారీ స్థాయిలో ఇతర ప్రాంతాలకు, ముఖ్యంగా ఇటుక బట్టీలకు తరలిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు.
ఈ నల్లమట్టి తరలింపులో ఉపయోగిస్తున్న భారీ లారీలు, ట్రిప్పర్లు మండల కేంద్రం మీదుగా నిరంతరం






రాకపోకలు సాగించడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వ కస్తూర్బా బాలికల విద్యాలయం, మహిళా జూనియర్ కళాశాల, పాఠశాలలు మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఈ వాహనాల రాకపోకల కారణంగా విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలుచోట్ల ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పరిమిత లోతు వరకు మాత్రమే మట్టిని తీయవలసి ఉండగా, సుమారు ఐదు మీటర్ల వరకు తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. పగటి సమయంలో సంబంధిత శాఖల పర్యవేక్షణలో మాత్రమే తరలించాల్సిన మట్టిని రాత్రి వేళల్లో కూడా తరలిస్తున్నారు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు చెరువు భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా నల్లమట్టి తరలింపు వెంటనే నిలిపివేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రహదారుల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..

మొదటిపేజీ తరువాయి..

"విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు.దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు.
అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ స్ట్రాటజిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967